TIMES OF VARTHA (18-04-24)f_times of varha main (13-2).qxd 4/19/2024 6:21 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్థన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | శుక్రవారం, 19 - ఏప్రిల్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 281 | పేజీలు 08 | వెల : 6/-


# కోడ్ ఉల్లంఘిస్తే చర్యలే



## రాష్ట్రంలో 3.31 కోట్ల మంది ఓటర్లు

- ఇప్పటికే కొందరిపై ఈసీ చర్యలు తీసుకుంది
- ప్రచారంలో పాల్గొనకుండా వారిపై నిషేధం విధించింది
- ఈసీ నోటీసులకు వివరణ కోసం కేసీఆర్ వారం గడువు కోరారు
- ఈ నెల 26 నుంచి ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్పుల పంపిణీ
- విలేకరుల సమావేశంలో సీఈఓ వికాస్‌రాజ్ వెల్లడి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఎన్నికల కోడ్ ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) చర్యలు తీసుకుంటోందని, ఎన్నికల ప్రచారంలో పాల్గొనకుండా ఇప్పటికే పలువురు నేతలపై నిషేధాన్ని విధించిందని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి (సీఈఓ) వికాస్‌రాజ్ చెప్పారు.

రాష్ట్రంలో సైతం కోడ్ ఉల్లంఘనకు సంబంధించి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాలతోపాటు కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికకు నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైన సందర్భంగా ఆయన గురువారం మీడియాతో మాట్లాడారు. ఎన్నికల కోడ్ పట్ల అన్ని పార్టీలకు అవగాహన కల్పించామని, ఎవరైనా ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు.

కోడ్ ఉల్లంఘన ఆరోపణలపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ఈసీ జారీ చేసిన నోటీసులకు వివరణ ఇచ్చే గడువు గురువారంతో ముగిసిందని, ఆయన మరో వారంపాటు గడువు పొడిగించాలని కోరారన్నారు. కేసీఆర్ విజ్ఞప్తిని ఈసీకి పంపించామని చెప్పారు. శ్రీరామనవమి సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించిన ఊరేగింపులో ఓ వర్గం ప్రజలను రెచ్చగొట్టేలా బీజేపీ ఎమ్మెల్యే టి.రాజాసింగ్, ఆ పార్టీ హైదరాబాద్ అభ్యర్థి మాధవీలత చేసిన విద్వేషకర ప్రసంగాలపై ఎలాంటి చర్యలు తీసుకున్నారన్న ప్రశ్నకు ఆయన సమాధానం దాటవేశారు.

కోడ్ ఉల్లంఘనకి సంబంధించి ఇప్పటి వరకు వివిధ పార్టీల నుంచి 28 ఫిర్యాదులు వచ్చాయని, ఇప్పటివరకు 4099 ఎఫ్ఐఆర్‌లను నమోదు చేశామన్నారు. ఓ పార్టీ ఎమ్మెల్యేగా కొనసాగుతూనే మరో పార్టీ తరఫున ఎంపీగా పోటీ చేయడానికి అనుమతించే విషయమై చట్టాలను పరిశీలించాల్సిన అవసరముందని తెలిపారు. సికింద్రాబాద్ స్థానం నుంచి కాంగ్రెస్ తరఫున బీఆర్ఎస్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పోటీకి దిగుతున్న విషయం తెలిసిందే.

### ఆన్‌లైన్‌లో నామినేషన్ వేయొచ్చు

ఆన్‌లైన్‌లో సైతం నామినేషన్ దాఖలు చేయొ చ్చని, అయితే ఈ నెల 24న మధ్యాహ్నం 3 గంటల్లోపు అభ్యర్థులు సంతకం చేసిన నామినేషన్ పత్రాల ప్రింట్ కాపీని సంబంధిత నియోజకవర్గ రిటర్నింగ్ అధికారికి సమర్పించాల్సి ఉంటుందని వికాస్‌రాజ్ తెలిపారు. నామినేషన్ ఫారంతోపాటు అఫిడవిట్‌లోని అన్ని ఖా ళీలను పూరించాలని, తమకు వర్తించని విష యాలను సైతం 'నాట్ అప్లికేబుల్'అని రా యాల్సి ఉంటుందన్నారు. ఒక్క ఖాళీ పూరించకపో యినా పరిశీలనలో నామినేషన్లు తిరస్కరిస్తారని చెప్పారు. ఎన్నికల ఖర్చుల కోసం అభ్యర్థులు కొత్త బ్యాంక్ ఖాతాను తెరవాల్సి ఉంటుందని, రాష్ట్రంలోని ఏ బ్యాంక్ నుంచైనా ఖాతా తెరవచ్చన్నారు. తొలి రోజు రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాల్లో మొత్తం 42 మంది అభ్యర్థులు మొత్తం 48 సెట్ల నామినేషన్లను దాఖలు చేశారని వికాస్‌రాజ్ వెల్లడించారు.

### 23లోగా పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తు చేసుకోవాలి

పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కోసం వికలాంగు లు, 85 ఏళ్లపైబడిన వయోజనులు, అత్యవసర సేవల ఉద్యోగులు/జర్నలిస్టులు ఈ నెల 23లోగా ఫారం-12డీ దరఖాస్తులను సంబంధిత నియోజకవర్గ రిటర్నింగ్ అధికారికి సమర్పించాలని సీఈఓ వికాస్‌రాజ్ సూచించారు. ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న సిబ్బందిలో ఇంకా 40వేల మంది పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకోలేదని, తక్షణమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. మే 3 నుంచి 6 వరకు తొలి విడత పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సదుపాయం కల్పిస్తామని చెప్పారు. ఈ నెల 26 నుంచి ఓటర్లకు ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్పుల పంపిణీ చేస్తామన్నారు. పాత ఓటరు గుర్తింపుకార్డులు కలిగిన 46 లక్షల మంది ఓటర్లకు వారి కొత్త ఓటరు గుర్తింపుకార్డు నంబర్లను తెలియజేస్తూ లేఖలు పంపినట్టు తెలిపారు. పాత నంబర్లతో ఓటు ఉ ండదని, కొత్త నెంబర్లతోనే ఉంటుందన్నారు.

### మహిళా ఓటర్లే అధికం

మిగతా 8లో..

# మోదీతో విజయన్ రహస్య ఒప్పందం



- కేరళ సీఎం కమ్యూనిస్టు కాదు కమ్యూనలిస్ట్ : సీఎం రేవంత్‌రెడ్డి
- ఈడీ, ఐటీ కేసులు ఉన్నన్ని రోజులు ఆయన సీపీఎంను, కేరళ ప్రజలను మోసం చేస్తారు
- జూన్ 9న రాహుల్ గాంధీ ప్రధానిగా ప్రమాణం చేస్తారు.. వయనాడ్ పర్యటనలో సీఎం ప్రసంగం

4లో..

# నేడే తొలి సమరం



- 21 రాష్ట్రాలు, యుటిలు : 102 లోక్‌సభ సీట్లు
- 92 అసెంబ్లీ సీట్లకూ నేడే పోలింగ్
- ఎన్నికల బరిలో 1600కి పైగా అభ్యర్థులు
- 41 హెలికాప్టర్లలో పోలింగ్ సిబ్బంది తరలింపు
- 1.87 లక్షల పోలింగ్ బూత్‌లు..16.63 కోట్ల మంది ఓటర్లు

**న్యూఢిల్లీ:** తొలి దశ లోక్‌సభ ఎన్నికలు శు క్రవారం జరగనుండటంతో 8 మంది కేంద్ర మంత్రులు, ఇద్దరు మాజీ ముఖ్య మంత్రులు, ఒక మాజీ గవర్నర్‌తో సహా 1600 మందికి పైగా అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించు కుంటున్నారు. 21 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన 102 పార్లమెంటరీ నియోజకవర్గాలలో పోలింగ్ జరగనున్నది. ఏడు దశలలో జరగనున్న ఈ ఎన్నికలలో తొలి దశలోనే అత్యధిక స్థానాలలో పోలింగ్ జరగనున్నది. లోక్‌సభ స్థానాలతోపాటు అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాలలోని 92 అసెంబ్లీ స్థానాలలో సైతం శుక్రవారం పోలింగ్ జరగనున్నది. తొలిదశ పోలింగ్ 102 లోక్‌సభ నియోజకవర్గాలలో 39 స్థానాలలో బిజెపి 2019 ఎన్నికలలో గెలుపొందింది. ఇవిఎంలతో 7 గంటలకు పోలింగ్ ప్రారంభమై సాయంత్రం 6 గంటలకు ముగియనున్నది. కొన్ని సీట్లలో మాత్రం పోలింగ్ ముగింపు సమయం మారుతుంది. మొత్తం 1.87 లక్షల పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు కాగా, 18 లక్షల మందికి పైగా పోలింగ్ సిబ్బందిని ఎన్నికల కమిషన్ నియమించింది. 16.63 కోట్ల మంది ఓటర్లు తొలి దశలో తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఓటర్ల లో 8.4 కోట్ల మంది పురుషులు, 8.23 కోట్ల మంది మహిళలు, 11,371 మంది థర్డ్ జెండర్‌కు చెందిన వారు ఉన్నారు. మొదటిసారి ఓటు హక్కును వినియోగించు కుంటున్నవారు 35.67 లక్షల మంది ఉ న్నారు. వీరుగాక 20 ఏళ్ల వయస్సు నుంచి -29 ఏళ్ల వయస్సు మధ్య ఉన్న వారు సుమారు 3.51 కోట్ల మంది ఉన్నారు. ఎన్నికల విధుల కోసం పోలింగ్ సిబ్బందిని, భద్రతా సిబ్బందిని తరలించేందుకు 41 హెలికాప్టర్లు, 84 ప్రత్యేక రైళ్లు, దాదాపు ఒక లక్ష వాహనాలను వినియోగిస్తున్నట్లు ఎన్నికల కమిషన్ తెలిపింది. 50 శాతానికి పోలింగ్

మిగతా 8లో..

# టచ్‌లో 25 మంది ఎమ్మెల్యేలు! : కేసీఆర్

- వాళ్లను బీఆర్ఎస్‌లోకి తేవాలా అని ఓ కాంగ్రెస్ ముఖ్య నేత అడిగిండు.. ఇప్పుడే వద్దని వారించా
- కాంగ్రెస్‌లో అంతా బీజేపీ పెత్తనమే.. లోక్‌సభ ఎన్నికల తర్వాత మనదే రాజ్యం: కేసీఆర్
- రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత
- ముస్లింలు మనవైపే.. ఎంఐఎం కూడా మనతోనే
- 104 మంది ఉన్న నన్నే బీజేపీ పడగొట్ట చూసింది
- 65 మంది ఎమ్మెల్యేలున్న కాంగ్రెస్‌ను వదుల్తదా?
- పార్టీ ఎంపీ అభ్యర్థులకు బీ-ఫామ్స్ అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువ కాలం మనుగడ సాగించేలా లేదని బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అభిప్రాయపడ్డారు. రేవంత్ రెడ్డి ప్రతిసారీ బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తు న్నారని, లోక్‌సభ ఎన్నికల తర్వాత ఆయన బీజేపీలోకి వెళ్లడం ఖాయమని కాంగ్రెస్ ముఖ్యనేత ఒకరు తనతో చెప్పారని పేర్కొన్నారు. ఒకవేళ అదే జరిగితే తాము బీఆర్ఎస్, ఎంఐఎంతో కలవాల్సి ఉంటుందని ఆయన అన్నారని వివరించారు. కట్టర్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రేవంత్‌తో కలిసి బీజేపీలోకి వెళ్లే అవకాశం లేదని, తనతో 25 మంది ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని, తాను మాత్రం బీఆర్ఎస్‌కే మద్దతు ఇస్తానని కాంగ్రెస్ నేత తనతో చెప్పారని కేసీఆర్ పేర్కొన్నారు. గురువారం తెలంగాణ భవన్‌లో పార్టీ లోక్‌సభ అభ్యర్థులు, నియోజకవర్గాల పార్టీ సమన్వయకర్తలు, ముఖ్య నేతలతో కేసీఆర్ భేటీ అయ్యారు. అభ్యర్థులకు బీఫాంలు అందించిన కేసీఆర్ ఎన్నికల ఖర్చులకు రూ. 95 లక్షల చెక్ అందించారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడు తూ ఉద్యమకాలం నుంచి నేటివరకు తెలంగాణ ప్రజల హకులను కాపాడుతూ వస్తున్నది బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని చెప్పారు. పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే వారు ఢిల్లీలో తెలంగాణ ప్రజల గొంతుకలై పనిచేస్తారని పేర్కొన్నారు. 'తెలంగాణ గొంతుక బీఆర్ఎస్, తెలంగాణ కోసం కొట్లాడేది బీఆర్ఎస్, తెలంగాణకు శ్రీరామరక్ష బీఆర్ఎస్, తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేది బీఆర్ఎస్' అని చెప్పారు. రాష్ట్రం మీద కాంగ్రెస్‌కు మమకారం లేదని విమర్శించారు.

### ఎన్నికల తర్వాత ఏమైనా జరగొచ్చు

పార్లమెంట్ ఎన్నికల తరువాత ప్రభుత్వంలో ఏమైనా జరగొచ్చని, ఎన్ని రోజులు అధికారంలో ఉంటుందన్నది అనుమానమేనని కేసీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ 104 సీట్లు, ఎంఐఎం 7 సీట్లతో కలుపుకొని బలంగా ఉ న్నప్పుడే ప్రభుత్వాన్ని పడగొట్టాలని బీజేపీ ప్రయత్నించిం దని ఆరోపించిన కేసీఆర్.. 65

మిగతా 8లో..

# పదేళ్లలో పది లక్షల కోట్లు

మంత్రి కిషన్‌రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు రూ.10 లక్షల కోట్లు కేటాయించిందని మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. గురువారం హైదరాబాద్‌లో "రిపోర్టు టూ పీపుల్" పేరిట నివేదిక ను కిషన్ రెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా గత తొమ్మిదేళ్ళలో ప్రధాని మోడీ నేతృత్వంలోని కేంద్రం ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి అందించిన సహకారం గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ను కిషన్ రెడ్డి చేశారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ ఎంపీగా , కేంద్రమంత్రిగా సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోనూ, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన అభివృద్ధి కా గురించి వివరిస్తూ నివేదికను ప్రజల ముందు కిషన్ రెడ్డి ఉంచారు. తనపై ఇప్పటి వర కు

మిగతా 7లో..

# కోమటిరెడ్డి బ్రదర్స్ చీటర్స్..



- మాజీ మంత్రి జగదీష్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు
- పార్లమెంటు ఎన్నికల తర్వాత రేవంత్ బీజేపీలోకి వెళ్లడం ఖాయం
- రేవంత్ రెడ్డి లీల్లి పుట్ అనడంలో ఎటువంటి సందేహం లేదు..
- కేసీఆర్ అనుభవం, కమిట్మెంట్ ముందు వీరంతా లీల్లి పుట్స్

7లో..

TIMES OF VARTHA (18-04-24)f_times of varha main (13-2).qxd 4/19/2024 6:21 AM Page 2



## తెలంగాణ స్టేట్ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏర్పాటు



### అధ్యక్ష కార్యదర్శులుగా రాజేష్, ధనుంజయ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ స్టేట్ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ (తెమ) జిల్లా అధ్యక్షులుగా సుంకరి రాజేష్,ప్రధాన కార్యదర్శిగా సంఘంకార్ ధనుంజయ్,కోశాధికారిగా పులి అనిల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ మేరకు ఎన్నికైన వారికి గురువారం టీయుడబ్ల్యుజె జిల్లా కమిటీ తరపున నియామక పత్రాలు అందజేశారు.తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ (ఐజెయు)కు తెమ అనుబంధంగా పని చేస్తుందని యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సంజీవ్ తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ స్టేట్ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ ను బలోపేతం చేయడంలో భాగంగా జిల్లాలో కొత్త కమిటీని ఎంపిక చేయడం జరిగిందన్నారు. జిల్లాలో ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల సమస్యలపై స్పందించి పని చేయాలని తెమ నూతన బాద్యులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఐజేయు కౌన్సిల్ సభ్యులు చింతల గంగాదాస్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డాక్టర్ బొబ్బిలి నర్సయ్య,జి.ప్రమోద్, నిజామాబాదు ప్రెస్ క్లబ్ కార్యదర్శి బైర శేఖర్, ఉపాధ్యక్షులు జెట్టి గోవింద రాజు,టీ యూ డబ్ల్యూజె ఐజెయు జిల్లా ప్రధాన కార్యదర్శి అరవింద్ బాలాజీ,కోశాధికారి సిరిగాద ప్రసాద్,అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు పాకాల నర్సింలు,యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి రెండు లక్షల రుణమాఫీ పై ఇంకెన్ని అబద్ధాలు చెప్తావు

### మోసపూరిత మాటలు కట్టిపెట్టు
### కాంగ్రెస్, బీజేపీ పార్టీలు అబద్ధపు మాటలు చెప్పి
### ఓట్ల దండుకునేలా చూస్తున్నారు
### ప్రజలే వీరికి తగిన బుద్ధి చెబుతారు
### బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



రెండు లక్షల రుణమాఫీ పై ఇంకెన్ని అబద్ధాలు మాట్లాడతావని నిజామాబాద్ రూరల్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. జిల్లా కేంద్రంలోని బీ అర్ ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఏదైతే సిఎం రుణమాఫీ పై చెప్పిన మాటలపై రేవంత్ రెడ్డి ఇంకెన్ని అబద్ధాలు చెప్తావని, 15 తారీకు అని చెప్పి ప్రభుత్వం ఏర్పడంగనే రుణమాఫీ చేస్తానన్నావు కానీ ప్రభుత్వం ఏర్పడి ఇప్పటికీ 130 రోజులు గడుస్తున్న రుణమాఫీ లేదన్నారు. మళ్లీ ఆగస్టు 15న చేస్తానని మరోసారి అబద్ధం ప్రచార మోసపూరిత మాటలు చెప్తున్నాడని ఆయన విమర్శించారు. ఈ మోసపూరిత మాటలు ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు అబద్ధపు మాటలు చెప్పి ఓట్ల దండుకునేలా చూస్తున్నారని, వారి మోసపూరిత మాటలు నమ్మకండని బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఒకే కుటుంబంలో ఇద్దరు ఎంపీలు ఉండటం, జిల్లా ప్రజలకు చేసింది శూన్యం అన్నారు. ఐదు సంవత్సరాలు సమయాన్ని వృధా చేసిన ఎంపి అరవింద్, అతని తండ్రి ఇలాంటి వ్యక్తులకు ఎంపీ ఎలక్షన్లో మోడీని అడ్డం పెట్టుకొని ఓట్లు దండుకోవడానికి ప్రచారం చేస్తున్నాడన్నారు. కావున ప్రజలు ఇప్పుడు వచ్చే ఎలక్షన్లో తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు.నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం లోని ప్రజలు కాంగ్రెస్, బిజెపిలకు ఓటు ద్వారా తగిన బుద్ధి చెబుతారని అన్నారు. రెండు పార్టీలకు బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైనదని అన్నారు. నిజామాబాద్ జిల్లాలో ఎక్కడి నుండైనా గెలిచి వచ్చిన వ్యక్తిని 40 సంవత్సరాల రాజకీయ సుదీర్ఘ అనుభవం కలిగిన వ్యక్తిని అని, ప్రజలు 40 సంవత్సరాలు నుంచి ఆదరిస్తున్నారు కాబట్టే రాజకీయంలో రాణిస్తున్నానన్నారు. ఇప్పుడు వచ్చే పార్లమెంట్ ఎలక్షన్ లో నిజామాబాద్ ప్రజలు ఆదరిస్తారని, టిఆర్ఎస్ పార్టీకి ఓటేసి భారీ మెజార్టీతో గెలిపిస్తారని ఆయన ఆశిస్తున్నానని తెలిపారు. ఈసారి ఎంపీ ఎలక్షన్లో భారీ మెజార్టీతో గెలిపిస్తే నిజామాబాద్ రూపు రేఖల్ని మార్చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. పార్లమెంట్లో కొట్లాడి నిజామాబాద్ జిల్లాకు నిధులు తీసుకువస్తానని, ఏదైతే ఆర్మూర్లో ఎమ్మెల్యే ఉన్నప్పుడు ప్రతిపక్షంలో కోట్లాడి ఆర్మూర్ కు లిఫ్ట్ ఇరిగేషన్, బైపాస్ రోడ్లు, హైవే బ్రిడ్జిలు తీసుకొచ్చిన ఘనత నాకు ఉందని ఆయన గుర్తు చేశారు. అదే పోరాటం, అదే స్ఫూర్తి నాలో ఇంకా ఉందని ఆయన గుర్తు చేశారు. కావున వచ్చే ఎన్నికల్లో ఆశీర్వదించండి సేవకుడిగా పని చేస్తా, నిజామాబాద్ లో ఏవైతే పెండింగ్ లో ఉన్న పనులన్నీ త్వరలో పూర్తి చేస్తానని ఆయన చెప్పారు. ఈనెల 19న మధ్యాహ్నం 12 గంటల ఐదు నిమిషాలకు కలెక్టరేట్ ఆఫీస్ లో నామినేషన్ దాఖలు చేయనున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఆర్థిక శాఖ మంత్రి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు హాజరుకానున్నారని పేర్కొన్నారు. కావున ఈ కార్యక్రమానికి ఏడు నియోజకవర్గాల నుంచి మున్సిపల్ చైర్మన్లు జడ్పిటిసిలు, ఎంపీపీలు, సర్పంచులు, ఉప సర్పంచులు, బిఆర్ఎస్ పార్టీ అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ విజి గౌడ్, మాజీ నూడ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, ధర్పల్లి జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్మోహన్, బెల్దర్ గోపి, సుజిత్ సింగ్ ఠాకూర్, శిర్ప రాజు, జిల్లా ముఖ్య నాయకులు, ఇందల్వాయి మండలం ముఖ్య నాయకులు, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం చెందిన వివిధ నాయకులు పాల్గొన్నారు.

## మొదటి రోజు రెండు నామినేషన్లు




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

పార్ల మెంటు ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ గురువారం ప్రారంభం కాగా, నిజామాబాద్ లోక్ సభ నియోజక వర్గానికి సంబంధించి మొదటి రోజు రెండు నామినేషన్లు దాఖలయ్యాయని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు.స్వతంత్ర అభ్యర్థిగా రాపెల్లి సత్య నారాయణ, విద్యార్థుల రాజకీయ పార్టీ అభ్యర్థిగా భుక్యానందు నామినేషన్లు వేశారని వివరించారు.

## కామ్రేడ్ డీవీ కృష్ణ స్మారక స్థూప నిర్మాణానికి శంకుస్థాపన

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని రేడియో స్టేషన్ ఎదురుగా ఉన్న సాయి నగర్ లో విప్లవోద్యమ నేత, కార్మిక యోధుడు, అమరుడు కామ్రేడ్ డి.వి. కృష్ణ స్మారక స్థూప నిర్మాణం కోసం శంకుస్థాపన జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ మాట్లాడుతూ.. కామ్రేడ్ డీవీ కృష్ణ ఆదర్శ కమ్యూనిస్టు, అరుదైన విప్లవోద్యమ నాయకుడని కొనియాడారు. కామ్రేడ్ డివి కృష్ణ తన జీవితాంతం విప్లవోద్యమం కోసం అవిశ్రాంతంగా కృషి చేసినారని తెలిపారు. 1969లో లేబర్ డిపార్ట్మెంటులో ఉద్యోగానికి రాజీనామా చేసి విప్లవోద్యమంలోకి వచ్చారని తెలిపారు. నిజామాబాద్ జిల్లాలో పార్టీ, కార్మిక, రైతు కూలీ ఉద్యమాల నిర్మాణాన్ని తీర్చిదిద్దారన్నారు. సిరిసిల్ల రైతాంగ పోరాటానికి మూలబిందువుగా నిలిచారన్నారు. అత్యంత నిజాయితీగా, ఆదర్శవంతంగా, రాజకీయాలలో విలువైన కమ్యూనిస్టు విప్లవకారునిగా నిలిచిన వ్యక్తి కామ్రేడ్ డీవీకే అని అన్నారు. అందువల్ల కామ్రేడ్ డీవీకే స్మారక స్థూపాన్ని నిర్మించి ఘన నివాళి అర్పించాలని పార్టీ జిల్లా కమిటీ భావించిందన్నారు. కామ్రేడ్ డీవీకే ద్వితీయ వర్ధంతి జూన్ 26న స్థూపావిష్కరణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాపంథా రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు వి. ప్రభాకర్, రాష్ట్ర నాయకులు ఎం. నరేందర్, జిల్లా నాయకులు బి. దేవారం, డి. రాజేశ్వర్, సాయగౌడ్, నగర కార్యదర్శి ఎం. సుధాకర్, డివిజన్ నాయకులు సంధ్యారాణి, సాయిబాబా, సాయరెడ్డి, చరణ్, సాయన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీరాముని పట్టాభిషేక మహోత్సవం...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణం శక్కర్ నగర్ లో గల శ్రీరామాలయంలో గురువారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీరామ పట్టాభిషేక మహోత్సవ వేడుకలు భక్తి శ్రద్ధలతో, ఘనంగా నిర్వహించారు. శ్రీ రామాలయ ప్రాంగణంలో రంగు రంగుల పుష్పాలతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంలో శ్రీ సీతారామలక్ష్మణ, ఆంజనేయ స్వాములను సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.పండితులు ప్రవీణ్ మహారాజ్ వేదమంత్రోచ్చారణాల నడుమ మంగళ వాయిద్యాలతో అత్యంత భక్తిశ్రద్ధలతో శ్రీ రాములోరి పట్టాభిషేకాన్ని వైభవంగా నిర్వహించారు.పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి పట్టాభిషేక మహోత్సవం తిలకించారు.ఈ సందర్భంగా పట్టాభిషేక మహోత్సవానికి విచ్చేసిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ విశ్వనాథం, కార్యదర్శి వెంకటేశ్వర శర్మ, కోశాధికారి లక్ష్మణ్ గుప్తా, ప్రతినిధులు శంకర్, రామరాజు, విష్ణువర్ధన్ రెడ్డి, హనుమాన్ మాల దారులు,భక్తులు,మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల పుట్టినరోజు వేడుకలు

### స్నేహ సొసైటీ దివ్యాంగుల మధ్య కేక్ కటింగ్ తో సంబరాలు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా పుట్టినరోజు వేడుకలను నిజామాబాద్ నగరంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మేయర్ దండు నీతు కిరణ్, నగర అధ్యక్షుడు సిర్పరాజు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం నగరంలోని మారుతి నగర్ స్నేహ సొసైటీలో మానసిక వికలాంగుల మధ్య మాజీ శాసనసభ్యుడు గణేష్ బీగాల పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంతేకాకుండా బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు సుజిత్ సింగ్ ఠాకూర్ ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా నగర అధ్యక్షులు సిర్ప రాజు, నాయకులు సుజీత్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ.. 70 ఏళ్ల చరిత్రలో నిజామాబాద్ దిశా దశలు మార్చి మిస్టర్ డెవలప్మెంట్ అని పేరు తెచ్చుకున్న మాజీ శాసనసభ్యుడు గణేష్ బిగాల జన్మదిన వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. నగర సుందరీకరణలో ఎంతో ఎనలేని కృషిచేసి రాత్రింబవళ్లు కష్టపడి హైదరాబాద్ తో పోటీపడేలా చేసిన ఘనత గణేష్ బిగాలకే దక్కుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు ఫయాజుద్దీన్, సుదాం రవిచందర్, పార్టీ అర్బన్ జనరల్ సెక్రటరీ ఎనగందుల మురళి, ధర్మపురి, గాండ్ల లింగం బిల్లా మహేష్, సత్యపాల్, చింతకాయల రాజుయెండల ప్రసాద్, కరిపే రాజు, శంకర్ మెతుకు శివకుమార్, అమర్, షేక్ హైమద్, ఇంతియాజ్, అబ్దుల్ భారి, అశోక్, రేసు హన్మండ్లు, శ్రీనివాస్ గౌడ్, కృష్ణ పాల్గొన్నారు

## పాస్ పోర్ట్ కార్యాలయ ప్రాంగణంలో సౌకర్యాలు కల్పించాలి

### టాయిలెట్లు లేక ప్రజలు ఇక్కట్లు
### వెంట వచ్చే వారు గంటల తరబడి నిలబడి వేచి చూడాల్సిన పరిస్థితి
### ఆధార్ కార్డు ఐడి ప్రూఫ్ గా పని చేయదు.., పాన్ కార్డ్ ఉండాలంటున్న పాస్ పోర్ట్ అధికారులు




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

జిల్లా కేంద్రంలోని పాస్పోర్ట్ కార్యాలయం వద్ద ఆ ప్రాంగణంలో కనీస సదుపాయాలు లేక జనాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.నిజామాబాద్ పాస్ పోర్ట్ సేవా కేంద్రంలో పాస్ పోర్ట్ కోసం సేవ కేంద్రానికి నిత్యం జిల్లా నలుమూలల నుంచి పాస్ పోర్ట్ సేవల కోసం ప్రజలు వస్తుంటారు.ఇక్కడికి వచ్చే వారికి ఫోర్ విల్లర్ వాహనాలకు సరియైన పార్కింగ్ సదుపాయం లేక పోవడడంతో వాహనాలను రోడ్డు పై పార్కింగ్ చేయడంతో ట్రాఫిక్ సిబ్బంది ఫైన్ వేస్తున్నారని, ఆ భయంతో ఎక్కడో దూరంలో పార్కింగ్ చేసుకొని రావాల్సి వస్తుందని అక్కడి ప్రజలు అవేదన వ్యక్తం చేస్తున్నారు. గల్ఫ్ దేశాలకు వెళ్ళే వారు ఇక్కడ పాస్ పోర్ట్ కోసం ఎంతో దూరం నుంచి వస్తుంటారు. చిన్న పిల్లలను వెంట తీసుకురావటంతో ఇక్కడ కూర్చోవడానికి కూడా చైర్స్ లేకపోవటంతో గంటల తరబడి నిల్చొని వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంటుంది. అంతే కాకుండా టాయిలెట్స్ సదుపాయం లెకపోవడం మూలంగా ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా మహిళలకు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితులు నెలకొంటున్నాయి. ఇదే కాంప్లెక్స్ భవనంలో ఎస్ బి ఐ బ్యాంక్,యూనియన్ బ్యాంక్ సైతం ఉండటంతో వాహనాల కోసం పార్కింగ్ ఇబ్బందులు మరింత తలెత్తుతున్నాయి. ఇదిలా ఉండగా ఆధార్ కార్డు, ఐడి ప్రూఫ్ గా పని చేయదని,ఓటర్ ఐ డి ఉన్నప్పటికీ పాన్ కార్డ్ తప్పని సరి అని అడగటంతో చాలా మంది వెనుదిరగక తప్పడం లేదు. ఆధార్ ను కేంద్రం ఐడి ప్రూఫ్ గా తీసుకోవద్దని చెప్పిందని పాస్ పోర్ట్ అధికారులు చెబుతున్నారని జనాలు వాపోతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి టాయిలెట్స్, సిట్టింగ్ బెంచీలు, పార్కింగ్ సదుపాయం కల్పించాలని కోరుతున్నారు.

## నేడు బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ బహిరంగ సభ

### పాత కలెక్టరేట్ గ్రౌండ్ లో సభకు ఏర్పాట్లు పూర్తి
### హాజరుకానున్న మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు
### ఆయనతో కలిసి నామినేషన్ దాఖలు చేయనున్న బాజిరెడ్డి గోవర్ధన్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ఈనెల 19న ఉదయం 10 గంటలకు ఓల్డ్ కలెక్టరేట్ గ్రౌండ్ లో జరుగనున్న భారత రాష్ట్ర సమితి పార్టీ పార్లమెంటు నియోజకవర్గ బహిరంగ సభకు ఏర్పాట్లు పూర్తి చేశారు. నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ నామినేషన్ దాఖలు చేయనున్న నేపథ్యంలో పార్లమెంట్ నియోజకవర్గ కార్యకర్తలు, నాయకులతో భారీ బహిరంగ సభను నిర్వహించనున్నారు. ఈ సభకు ముఖ్య అతిథిగా మాజీ ఆర్థిక శాఖ మంత్రి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సిద్దిపేట్ ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు పాల్గొంటారని పార్టీ నాయకులు తెలిపారు. అనంతరం ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మాజీ మంత్రి హరీష్ రావుతో కలిసి నామినేషన్ దాఖలు చేయనున్నారు. కావున నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ మున్సిపల్ చైర్మన్లు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, సొసైటీ చైర్మన్లు, సొసైటీ డైరెక్టర్లు, సర్పంచులు, ఉప సర్పంచులు, బిఆర్ఎస్ పార్టీ మండలాల అధ్యక్షులు, పార్టీ అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## నేడు శ్రీ మరిగమ్మ దేవి విగ్రహ ప్రతిష్టాపన..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ మండలంలోని పెగడాపల్లి గ్రామంలో నేడు శ్రీ మరిగమ్మ దేవి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. విగ్రహ ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమంలో భాగంగా గురువారం గణపతి ఆరాధన, పుణ్యవచనం, అగ్నిహోమం, యజ్ఞం, నీటి, దాన్య దివాసము, ఫల పుష్ప మొదలగు విగ్రహాలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు.శుక్రవారం ప్రాణ ప్రతిష్ట విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఉంటుంది. ఇట్టి కార్యక్రమంలో మరిగమ్మ దేవాలయం ఆలయ కమిటీ సభ్యులు టి రామయ్య, అబ్బయ్య,పోశెట్టి ,భాను ప్రకాష్ ,మోహన్ ,సురేష్, రాజు, సాయిలు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
19-04-2024


# ఎంపీ ఎన్నికల బరిలో రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగి

**ఇండిపెండెంట్ కాండేట్‌గా నామినేషన్ దాఖలు**

**కాంగ్రెస్, బిజెపిలు 1995 నుంచి రిటైర్డ్ ఉద్యోగులను నిర్లక్ష్యం చేశారు**

**జిల్లా వ్యాప్తంగా ఆరు డిపోలలో 15 వేల మంది రిటైర్డ్ ఉద్యోగుల మద్దతు ఉంది**


**మీడియాతో మాట్లాడిన ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగి, స్వతంత్ర అభ్యర్థి సత్యనారాయణ**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థిగా ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగి రాపల్లి సత్యనారాయణ స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్లో ఉన్న రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ వేసి అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 1995 సంవత్సరం నుంచి రిటైర్డ్ ఉద్యోగుల విషయంలో కాంగ్రెస్, బిజెపి పార్టీలు నిర్లక్ష్యం వహిస్తున్నాయన్నారు. ఆయా పార్టీలు రాజకీయ లబ్ధి కోసం తమను పావులుగా మార్చుకుంటున్నారు గానీ కనీసం తమకు పెన్షన్ కూడా మంజూరు చేయడం లేదని ఆయన విమర్శించారు. అందుకే అన్ని పార్టీలకు నిరసనగా పార్లమెంటులో ఆర్టీసీ, ఇతర కార్పొరేషన్ సంస్థలైన రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను పార్లమెంట్ సాక్షిగా తన గొంతుకై వినిపిస్తానన్నారు. అదేవిధంగా తాను 1995లో పెన్షన్ 7500 డిఏ ఇవ్వాలని కొట్లాడుతూ వస్తున్నామని, ఈ విషయంలో పార్లమెంట్ సాక్షిగా ఢిల్లీలో గతంలో మాజీ కేంద్ర మంత్రికి పలుమార్లు విన్నవించినప్పటికీ ఆయన పట్టించుకున్న దాఖలాలు లేవని వాపోయారు. ఈ కారణంతోనే తమ గళాన్ని వినిపించడానికి పార్లమెంటులో ఎంపీ అభ్యర్థిగా నిలబడి తమ సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. అయితే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆరు బస్సు డిపోల వారిగా 15 వేల రిటైర్డ్ ఉద్యోగుల మద్దతు తమకు ఉందని, జాతీయస్థాయిలో రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు అశోక్, రామావత్ తమ సమస్యలపై ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద దీక్షలు సైతం చేపట్టిన సందర్భాలు ఉన్నాయన్నారు. ఆయన రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల గలాన్ని వినిపించడానికి ఎంపీగా పోటీ చేస్తున్నానని, రిటైర్డ్ ఉద్యోగుల తో పాటు ప్రతి ఒక్కరు తనకు మద్దతు తెలుపాలని కోరారు.

## చర్చి పాస్టర్లతో కాంగ్రెస్ నాయకుల సమావేశం



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలోని చైతన్య కాలనీలో చర్చిలో నియోజకవర్గంలోని చర్చ్ పాస్టర్లతో గురువారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించారు. క్రిస్టియన్ సోదరుల అభివృద్ధికి కృషి చేస్తామని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో హస్తము గుర్తుపై ఓటు వేసి, కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి విజయవంతానికి కృషి చేయాలని కోరారు. అనంతరం నియోజకవర్గంలోని మైనార్టీ సోదరులు ఉమ్రా ప్రార్థనకై మక్కా మదీనాకి వెళ్తున్న మైనార్టీ సోదరులను కలిసిన మాజీ శాసనసభ్యులు బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గౌరవ ఏనుగు రవీందర్ రెడ్డి, జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ షెట్కర్ తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కలిసి వారితో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

## ధర్మ సమాజ్ పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా కండెల సుమన్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



త్వరలో జరగబోయే లోక్ సభ ఎన్నికల్లో ధర్మ సమాజ్ పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా కండల సుమన్ ను ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ విశారదన్ మహరాజ్ హైదరాబాద్ లోని రాష్ట్ర కార్యాలయంలో ప్రకటించారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ నిజామాబాద్ పార్ల మెంట్ అభ్యర్థిగా నియమించిన డాక్టర్ విశారదన్ కు కృతజ్ఞతలు తెలియజేస్తూ బిజెపి, కాంగ్రెస్, బీఆర్ఎస్ ఈ మూడు పార్టీల రెడ్డి, వెలమ అగ్రకులాలు కలిసి మూడు కోట్ల మంది బీసీ,ఎస్సీ,ఎస్టీలను ముంచటానికి,మోసగించడానికి మళ్లీ సిద్ధమయ్యాయని ఆయన ఆరో పించారు. దీన్ని అంతే బలంగా దీటుగా ఎదుర్కోవడానికి బిసి,ఎస్సీ,ఎస్టీ సమాజాన్ని అప్రమత్తం చేసి సమాయత్తం చేయడానికి ధర్మసమాజ్ పార్టీ సిద్ధపడిందని అన్నారు. నిజా మాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలంతా ధర్మ సమాజ్ పార్టీని ఆశీర్వదించాలని ఆయన కోరారు.

## డ్రైవర్ నిర్లక్ష్యం.. విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం

**రైల్వే గేట్ పడ్డ ఆపని ప్రైవేట్ పాఠశాల బస్సు డ్రైవర్..**

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్




బోధన్ పట్టణంలోని ప్రధాన రహదారిపై ఉన్న రైల్వే ట్రాక్ వద్ద గేట్ పడే సమయంలో ఓ ప్రైవేటు పాఠశాల బస్సు డ్రైవర్ రైల్వే గేటు మధ్యలో బస్సును నిలిపివేసిన ఘటన గురువారం చోటు చేసుకుంది. తిరుపతికి వెళ్లే రాయలసీమ ఎక్స్ ప్రెస్ రైలు బోధన్ నుండి నిజామాబాద్ వైపు వెళున్న సమయానికి రైల్వే సిబ్బంది గేటును వేస్తున్న క్రమంలో అటువైపు వస్తున్న ప్రైవేట్ పాఠశాల బస్సు డ్రైవర్ బస్సును ఆపకుండా ప్రమాదకరంగా రైల్వే గేటులోకి తీసుకొచ్చి రెండు గేట్ల మధ్యలో బస్సును నిలిపివేశారు. దీంతో ప్రయాణికులు కోపోద్రిక్తులై డ్రైవర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. రైలు వస్తున్న క్రమంలో గేటు వేస్తున్న కూడా విద్యార్థులతో కూడిన బస్సును గేటు మధ్యలోకి తీసుకొచ్చి ఆపడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. జరగకూడనిది జరిగితే బాధ్యులు ఎవరిదని నిలదీశారు. ప్రైవేట్ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం వలనే ఇలా జరిగిందని స్థానికులు ఆరోపించారు

## ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థను పర్యవేక్షించిన పోలీస్ కమీషనర్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

నిజామాబాద్ పోలీస్ కమీషనర్ కల్మేశ్వర్ సింగెనవర్ నిజామాబాద్ పట్టణ కేంద్రంలో గల ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థను క్షుణ్ణంగా పర్యవేక్షించారు. ఇందులో భాగంగా పూలాంగ్ చౌరస్తా, నిఖిల్ సాయి చౌరస్తా, కోర్టు చౌరస్తా, బైపాస్ రోడ్డు చౌరస్తా, క్రిష్ణ మందిర్ చౌరస్తా తదితర ట్రాఫిక్ సిగ్నల్ వద్ద ఏ వైపు నుంచి భారీ వాహనాలు వస్తుంటాయి, ఏ వైపు నుంచి ఎక్కువగా వాహనాదారులు వస్తుంటారు, ట్రాఫిక్ సిగ్నల్స్ సమయాన్ని ఏ మొత్తంలో టైమ్ ను ఏర్పాటు చేయాలి అని క్షుణ్ణంగా పర్యవేక్షించి తదుపరి వాటి నియంత్రణ కోసం తీసుకోవల్సిన చర్యల గురించి సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎ.సి.పి నారాయణ, ట్రాఫిక్ సి.ఐ వి. వెంకటనారాయణ తదితరులు ఉన్నారు.

## శ్రీరామ మఠంలో అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండల కేంద్రంలో గల సనాతన శ్రీరామ మఠంలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం శ్రీరామ మఠం వంశజులు ఘనంగా నిర్వహించారు. ఎడపల్లి మండల కేంద్రంలో 370 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన శ్రీ రామమఠంలో శ్రీరామ జన్మోత్సవం వేడుకలను బుధవారం కన్నులపండువగా ఘనంగా నిర్వహించగా, గురువారం శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ మేరకు వేడుకల్లో పాల్గొన్న మఠం వంశజులు ప్రత్యేక పూజలు చేసి శ్రీ సీతారాముని ప్రతిమను ఆలయ ఆవరణలో ప్రత్యేకంగా అలంకరించిన కల్యాణ మండపంలో కల్యాణ మహోత్సవం నిర్వహించారు. అనంతరం డోలు,సన్నాయి మేళ,తాళలతో మండల కేంద్రం శివారులోగల గోవిందుపూర్ హనుమాన్ మందిరానికి వెళ్లి ప్రత్యేక పూజలతో పాటు భజన కార్యక్రమాలు నిర్వహించి ఉత్సవ విగ్రహాలతో గ్రామంలో శోభయాత్ర నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ ఆత్మారామ్,అన్న జయరాం మాహారాజ్ లు మాట్లాడుతూ... సనాతనంగా



వస్తున్న ఆచారం ప్రకారం శ్రీ రామ మఠంలో నవమి రోజున శ్రీ రాముని జన్మోత్సవాలు జరుపుకొని దశమి (గురువారం )నాడు శ్రీ సీతారాముల కళ్యాణం,సాయంత్రం పట్టాభిషేకం నిర్వహించడం జరిగిందన్నారు. శ్రీరామ మఠంలో నిర్వహించే శ్రీరామ జన్మోత్సవం అనంతరం సంతానం లేని దంపతులు బాలరాముని వొళ్ళోకి తీసుకుంటే సంతాన ప్రాప్తి తోపాటు స్వామివారి అనుగ్రహం కలుగుతుందని అన్నారు. శ్రీరామ మఠంలో నిర్వహించిన సీతారామ కళ్యాణ మహోత్సవానికి



భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. పలువురు భక్తులు, పలు ఆలయాల నిర్వాహకులు శ్రీ సీతారాములకు పట్టు వస్త్రాలు సమర్పించారు. శ్రీరామమఠంలో నిర్వహించిన కార్యక్రమంలో జడ్పి వైస్ చైర్మన్ రజితయాదవ్,మఠం పీఠాధిపతి జయరామ్ మహారాజ్ తో పాటు మాజీ సర్పంచ్ ఆకుల మాధవి శ్రీనివాస్, ఎంపీటీసీలు, ఆత్మల శ్రీనివాస్, మల్లెపూల శ్రీనివాస్, పలువురు ప్రజా ప్రతినిధులు, వేడుకలను తిలకించేందుకు పలుగ్రామాల నుండి ప్రజలు తరలివచ్చి వేడుకల్లో పాల్గొన్నారు.

## కెసిఆర్ చేతుల మీదుగా బీ - ఫారమ్ అందుకున్న బాజిరెడ్డి గోవర్ధన్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ పార్లమెంట్ భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ గురువారం తెలంగాణ భవన్లో కెసిఆర్ చేతుల మీదుగా బీ - ఫారమ్ అందుకున్నారు. నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆయన హైదరాబాద్లో పార్టీ అధ్యక్షుడు కలవకుండా చంద్రశేఖర రావు ద్వారా బీఫామ్ అందుకున్నారు. అయితే ఈనెల 19న ఆయన నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్లో నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, రాజ్య సభ సభ్యుడు కె. ఆర్. సురేశ్ రెడ్డి, ఎమ్మెల్యేలు సంజయ్ కుమార్, కల్వకుంట్ల సంజయ్, మాజీ ఎమ్మెల్యేలు బిగాల గణేశ్ గుప్తా, జీవన్ రెడ్డి, జడ్పీ ఛైర్మన్ విఠల్ రావు, మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్, దావ వసంత, అలీం, ప్రభాకర్ రెడ్డి, లోక బాబు రెడ్డి, షకీల్ ఫాతిమా, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచిన బిజెపి నీ ఓడించడమే మునీర్ కు నిజమైన నివాళి

**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

కేంద్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచిన బిజెపి ప్రభుత్వాన్ని ఓడించడమే మునీర్ అహ్మద్ కు ఇచ్చే నిజమైన నివాళి అని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు అన్నారు. సిపిఎం పార్టీ నగర కమిటీ సభ్యుడు మునీర్ అహ్మద్ సంతాప సభను నగరంలోని బహుజన కాలనీలో నిర్వహించారు. సంతాప సభకు హాజరైన సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం ప్రజల పక్షాన పోరాడిన వ్యక్తి మునీర్ అహ్మద్ ఇల్లు లేని నిరుపేదల కోసం బహుజన కాలనీలో ఇండ్ల స్థలాల పోరాటం నిర్వహించటంలో కీలక పాత్ర పోషించి కరోనా కాలంలో కూడా కాలనీవాసులకు సరుకులను, ఆహార పదార్థాలను అందించారని అన్నారు. మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా చివరి వరకు పోరాడారని, జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలకు బిజెపి అనేక హామీలు ఇచ్చి వాటిని అమలు చేయడంలో విఫలమవడంతో ఎన్నికల్లో బిజెపిని ఓడించాలని ఆయన ఆలోచించారని, ప్రధానంగా పేదలకు పని అవకాశాలను కల్పించడంలో కానీ అవినీతి సొమ్మును రాబట్టడంలో కానీ ఉద్యోగాలను ఇవ్వటంలో కానీ విఫలమయ్యారని ఆరోపించారు. ప్రజా సమస్యలపై పోరాడే వారిపైన మత విద్వేషాలను రెచ్చగొట్టి రాజకీయ స్వలాభం కోసం తున్న బిజెపిని ఓడించటం ద్వారా మాత్రమే మునీర్ అహ్మద్ ఆశయం కోసం పని చేసిన వారమవుతామని ఆయన అన్నారు. ఈ సంతాప సభలో సిపిఎం నగర కార్యదర్శి ఈ. సూరి, జిల్లా కమిటీ సభ్యురాలు సుజాత, నాయకులు విగ్నేష్, మహేష్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జాగాలు కబ్జాకు గురైతే చూస్తూ ఊరుకోం...

**అర్బన్ మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ....**



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ప్రభుత్వ జాగాలు, స్థలాలు, భూములు కొన్ని వర్గాల వారు కబ్జా చేస్తున్నారని, అలాంటి చర్యలను తాము చూస్తూ ఊరుకోమని సనాతన హిందూ ధర్మ పరిరక్షణకు తాము పాటుపడుతామని నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీ నారాయణ అన్నారు. గురువారం ఎడపల్లి మండలంలోని జానకంపెట్ గ్రామ శివారులో స్వయంభూ వెలిసి బయల్పడిన శివలింగం, నంది విగ్రహాలను ఆయన స్థానికులతో కలిసి దర్శించుకున్నారు. ఈమేరకు స్థానికులు విగ్రహాలు బయల్పడిన విధానం ఆస్థల విషయాలు వివరించారు. కొందరు వ్యక్తులు ప్రభుత్వ స్థలాన్ని,స్మశాన వాటికను కబ్జా చేస్తున్నారని, అక్కడ విగ్రహాలు బయల్పడిన స్థలం తమదంటూ కొందరు ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. ఈవిషయమై కలెక్టర్ దృష్టికి తాను తీసుకువెళతానని యెండల హామీ ఇచ్చారు. అంతేకాకుండా పురావస్తు శాఖ ద్వారా ఇక్కడ తవ్వకాలు జరిపిస్తే మరిన్ని విగ్రహాలు బయల్పడే అవకాశాలు ఉన్నాయని దీనికై ప్రభుత్వానికి, జిల్లా కలెక్టర్ కు లేఖ రాయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ స్థలాలు, ఆలయ భూములు ఎవరైనా కబ్జాకు పాల్పడినా, కొనుగోలు చేసినట్లు తెలిసినా ఊరుకునేది లేదన్నారు. ఇలాంటి పుణ్యస్థలంలో భవ్యమైన శివాలయం నిర్మాణం చేపట్టాలని సూచించారు. అంతేకాకుండా ప్రతీ సోమవారం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఆయన వెంట ఎంపీటీసీ సంజీవ్, బీజేపీ జిల్లా నాయకులు ఉప్పుసురేష్, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

TIMES OF VARTHA (18-04-24)f_times of varha main (13-2).qxd 4/19/2024 6:21 AM Page 4



# ఢిల్లీ పీఠానికి గల్లీలో ఇంటింట ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే ధన్పాల్

**ఔర్ ఏక్ బార్ మోడీ సర్కార్ నినాదాన్ని బలపరచాలి**

**నిజామాబాద్ అర్బన్ ఇంటింట ప్రచారంలో ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించి తిరిగి మోడీ పాలన రావాలని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా నిజామాబాద్ నగరంలో ఇంటి ఇంటా ప్రచారాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 34వ డివిజన్లో దేవి రోడ్, మర్వాడీగల్లీ, కుమ్మర్ గల్లీ, గోదాం రోడ్, అశోక్ నగర్ లో బిజెపి మోదీ సంకల్ప పత్రాన్ని పంచిపెడుతూ ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. అనంతరం ధన్పాల్ మాట్లాడుతు ప్రజలందరూ మరో సారి మోదీ పాలనను కోరుకుంటున్నారని, ఏ గడపకు వెళ్లినా, ఎవరిని అడిగినా ఒకటే నినాదం "ఔర్ ఏక్ బార్ మోదీ సర్కార్" అని చెప్తున్నారని ఆయన అన్నారు. ఎందుకంటే ఈ రోజు బిజెపి 10 ఏళ్ల పరిపాలన ప్రజల గుండెల్లో నిలిచిపోయే ఎన్నో విప్లవత్మక విజయాలు సాధించించిందని, అయోధ్య రామమందిర నిర్మాణం, 370 ఆర్టికల్ రద్దు, సి ఏ ఏ, మహిళా రిజర్వేషన్ బిల్, త్రిబుల్ తలక్ రద్దు, ఇలా ఎన్నో విజయాలు సాధించినప్పటికి ఈ దేశాన్ని విశ్వగురువుగా నిలబెట్టాలన్న సంకల్పంతో బిజెపి పార్టీ పని చేస్తుందని ఆయన అన్నారు. ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేస్తూ 11వ స్థానంలో ఉన్న దానిని ఐదవ స్థానానికి తీసుకురావడం జరిగిందని సంతోషం వ్యక్తం చేశారు. ఇవే కాకుండా దేశంలో బిజెపి సంక్షేమ పథకం చేరని ఇల్లు లేదని, గరీబ్ అన్న కళ్యాణ్ యోజన కింద ఉచిత రేషన్, స్వచ్ భారత్ కింద మరుగుదొడ్లు, ఉజ్వల యోజన ద్వారా ఉచిత గ్యాస్, సుకన్య సమృద్ధి యోజన, అవస్ యోజన కింద ఇండ్ల నిర్మాణం, వీధి వ్యాపారులకు ముద్ర లోన్స్ ఇలా చెప్పుకుంటూ పోతే అనేక సంక్షేమపథకాలు తీసుకురావడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా కరోనా కష్టకాలంలో ఉచిత వాక్సిన్ ఇచ్చి తమ ప్రాణాలు నిలబెట్టిన దేవుడు నరేంద్రమోదీ అని, గడిచిన పదేళ్లలో ఒక్క అవినీతి మచ్చ లేకుండా ఒక్క బాంబు దాడులు లేకుండా పరిపాలిస్తున్న మోడీకే మా ఓటు అని ప్రజలు చెప్తున్నారన్నారు. ఈ కాంగ్రెస్, బిఆర్ఎస్ మాయమాటలు నమ్మేపరిస్థితిలో ప్రజలు లేరని, ఈ రెండు పార్టీల ధోరణి ఒక్కటే అని, బిజెపి పార్టీ మోదీ ఈ దేశఅభివృద్ధి కోరుకుంటే, కాంగ్రెస్ పార్టీ దేశ విచ్ఛిన్నాన్ని కోరుకుంటుందని ఏద్దేవా చేసారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీల మోసంతో అధికారంలోకి వచ్చి ఒక్క గ్యారంటీ కూడా అమలు చేయలేదని, కాంగ్రెస్, బిఆర్ఎస్ కీ ఎన్నికల సమయంలోనే ప్రజలు గుర్తుకు వస్తారని, దమ్ముంటే కాంగ్రెస్ 100 రోజుల్లో అమలు చేస్తానన్నా హామీలు నెరవేర్చి ఓట్లు అడగాలని అన్నారు. మోదీ గ్యారంటీ అంటే గ్యారంటీగా అమలు చేసే గ్యారంటీ అని, దేశమంతా బిజెపి, మోదీని విశ్వసిస్తున్నారని, తప్పకుండ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మరోసారి ఈ కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు ఓటుతో బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మి నారాయణ, బంటు ప్రవీణ్, పవన్ ముందడ, పగడాల సాయి, మహిళా మోర్చా అసంబ్లీ కన్వినర్ వనిత, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోదీతో విజయన్ రహస్య ఒప్పందం

(మొదటి పేజీ తరువాయి)..

కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ప్రధాని మోదీతో కుమ్మక్కై కేరళ ప్రజలనే గాక, సొంత పార్టీ సీపీఎంను కూడా మోసం చేస్తున్నారని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ధ్వజమెత్తా రు. పినరయి విజయన్, ఆయన కుటుంబసభ్యులు అవినీతిలో కూరుకుపోయారని విమర్శించారు. బంగారం స్మగ్లింగ్‌లో సీఎం, ఆయన కుటుంబసభ్యుల పాత్ర ఉండటం తనకు ఆశ్చర్యాన్ని కలిగించిందన్నా రు. విజయన్‌పై ఈడీ, ఐటీ కేసులున్నప్పటికీ మోదీ చర్యలు తీసుకోవడం లేదని, ప్రధాని మోదీతో కేరళ సీఎం రహస్య ఒప్పందం చేసుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పోటీ చేస్తున్న కేరళలోని వయనాడ్ లోక్‌సభ స్థానంలో పర్యటిస్తున్న రేవంత్ గురువారం అక్కడ జరిగిన రైతుల సమావేశంలో ప్రసంగించారు.

కమ్యూనిస్టు కాదు... కమ్యూనలిస్టు : రాష్ట్రాల ప్రయోజనాలు, రావాల్సిన నిధుల కోసం కేంద్రంతో పోరాటం చేయాలని, ఈ దిశగా తెలంగాణ, కర్ణాటక, జారండ్, ఢిల్లీ వంటి రాష్ట్రాలు నిధుల కోసం పోరాడుతున్నాయని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. అయితే కేరళ సీఎం విజయన్ మాత్రం కేంద్రంతో పోరాటం చేయకుండా, మతతత్వ బీజేపీతో కలిసి పనిచేస్తున్నారని ఆరోపించారు. పైకి సీపీఎం పార్టీకి చెందిన ముఖ్యమంత్రిగా, కమ్యూనిస్టు నాయకుడిగా కనిపిస్తున్న విజయన్ కమ్యూనిస్టు కాదని, కమ్యూనలిస్టు అని వ్యాఖ్యానించారు. వయనాడ్‌లో బీజేపీ అభ్యర్థి సురేంద్రన్‌కు విజయన్ మద్దతు ఇస్తున్నారని ఆరోపించారు. ఈడీ, ఐటీ కేసులున్నన్ని రోజులు సీపీఎం కోసం విజయన్ పని చేయరని దుయ్యబట్టారు.

వయనాడ్ ప్రజల అభిమానాన్ని చూసేందుకే వచ్చా.. : కేరళ ప్రజలు కష్టపడే మనస్తత్వం కలిగిన వారని, తెలివైన వారని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కేరళ ప్రజల శ్రమ వల్ల దుబాయ్ లాంటి దేశాలు అభివృద్ధి చెందాయి కానీ కేరళ మాత్రం అభివద్ధి చెందలేదన్నారు. మణిపూర్‌లో వందలాది మంది క్రిస్టియన్లు బీజేపీ గూండాల చేతిలో చనిపోయారని, అయినా మోదీ, కేంద్ర హెూం మంత్రి అమిత్ షా మణిపూర్‌లో పర్యటించలేదని మండిపడ్డారు. కానీ రాహుల్ గాంధీ అక్కడి బాధితులను కలిసి మాట్లాడారని గుర్తు చేశారు.

# మహనీయుల జయంతి ఉత్సవ వేడుకలను విజయవంతం చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఈనెల 20న నిర్వహించే మహనీయుల జయంతి ఉత్సవ వేడుకలను విజయవంతం చేయాలని గురువారం బాన్సువాడ ఆర్ అండ్ బి అతిథి గృహంలో స్థానిక మహనీయుల ఉత్సవ సమితి ప్రతినిధులు తెలిపారు. బాన్సువాడ డివిజన్ పరిధిలోని దళిత సోదరులు అధిక సంఖ్యలో హాజరై మహనీయుల జయంతి వేడుకల ఉత్సవాలను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా నిర్వహించే బహుజన పరివర్తన ర్యాలీలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలిండి అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బంగారు మైసయ్య, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జుక్కంటి పాండురంగం, అంబేద్కర్ సంఘం డివిజన్ కార్యదర్శి మల్లూరి సాయిలు, డివిజన్ గౌరవ అధ్యక్షుడు గౌడి నరసింహులు, తోపాటు దొంకంటి ఆంజనేయులు, నక్క సుధీర్, డోన్ కంటి వినోద్, గైని పోచయ్య, తదితరులు, పాల్గొన్నారు.

# బాన్సువాడలో నాచారం పీఠాధిపతులు మధుసూదనానంద సరస్వతి స్వామీజీ పాదపూజ మహెూత్సవం



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ లో గురువారం శబరిమలై మహాపాదయాత్ర గురుస్వామి గురు వినయ్ గురు స్వామి సగృహంలో శ్రీ శ్రీ మధుసూదనంద సరస్వతి స్వామీజీ శ్రీ క్షేత్రం నాచారం పీఠాధిపతుల కు పాదపూజ మహెూత్సవం నిర్వహించడం జరిగింది. పాదపూజ అనంతరం స్వామీజీ శ్రీ రామ నవమి సందర్భంగా రామాయణం చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా స్వామీజీ ప్రవచనం కు వచ్చిన.భక్తులకు ఆశీర్వాదం. ప్రసాదం ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఈ కార్యక్రమంలో భాగంగా బాన్సువాడ అయ్యప్ప అన్నదాన ట్రస్ట్ కు మా తల్లిదండ్రుల జ్ఞాపకార్థం శ్రీ కీర్తిశేషులు గురువిట్టల్ నాయనా. శ్రీ కీర్తిశేషులు గురు జ్ఞానేశ్వరి అమ్మ వారి జ్ఞాపకార్థం అన్నదాన ట్రస్ట్ కుగురువినయ్ కుమార్ గురు రేణుక కుటుంబ సభ్యులు కలిసి.21000. ఇరవై ఒక్క వెయ్యి రూపాయలను చెక్కు ధార అయ్యప్ప అన్నదాన ట్రస్ట్ గౌరవ అధ్యక్షులునరసన్న చారి కి , బెజగం శంకర్ గురుస్వామి కి గురువు చేతులమీదుగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వామివారి శిష్య బృందం సభ్యులు, భక్తులు, తదితరులు, పాల్గొన్నారు.

# భువనగిరి ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన ప్రముఖ సామాజికవేత్త

**హైకోర్టు న్యాయవాది శ్రీ నర్రి స్వామి కురుమ**

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం



సంస్థాన్ నారాయణపురం దేశవ్యాప్తంగా కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న లోక్సభ ఎన్నికల నామినేషన్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని మొదటి రోజు భువనగిరి పార్లమెంటు సభ్యులుగా ఎన్నికవ్వడం కోసం నామినేషన్ వేసిన ప్రముఖ సామాజికవేత్త హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి కుర్మ.ఈ సందర్భంగా తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు లాయర్స్ పోరంపర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హైకోర్టు ప్రముఖ న్యాయవాది నరేష్ స్వామి కుర్మ, మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు సేవ చేయాలనే సంకల్పంతో బోనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలోని అత్యధిక జనాభా ఉన్న బడుగు బలహీన వర్గాల అభ్యర్థిగా భువనగిరి పార్లమెంటు అభ్యర్థిగా నామినేషన్ జరిగింది.నేను జన్మించిన ప్రాంతం భువనగిరి పార్లమెంట్లో ఉండడం మా జన్మభూమి రుణం తీర్చుకోవాలని కల్పంతో నామినేషన్ వేయడం జరిగింది.ప్రతి ఒక్క బడుగు బలహీన వర్గాల బిడ్డ బోనగిరి నియోజకవర్గ ప్రజలందరూ మీ అమూల్యమైనటువంటి ఓట్లు వేసి గెలిపిస్తే పార్లమెంట్లోని గొంతు వినిపిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

# ఈటెల భారీ మెజారిటీతో గెలుపు తథ్యం..

**నామినేషన్ ర్యాలీయే సాక్ష్యం : వద్దేపల్లి రాజేశ్వర్ రావు**

**మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటెల నామినేషన్**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



గురువారం శామీర్ పేట్ కలెక్టరేట్ లో మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ నామినేషన్ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం నుండి ర్యాలీగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వద్దేపల్లి రాజేశ్వర్ రావు పాల్గొన్నారు. ఈ ర్యాలీ కూకట్ పల్లి నియోజకవర్గం నుండి శామీర్ పేట్ కలెక్టరేట్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈటెల రాజేందర్ అన్న భారీ మెజారిటీతో గెలవబోతున్నారని దానికి సాక్ష్యం జరిగిన నామినేషన్ ర్యాలీనే అని అన్నారు. బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలని అన్నారు. పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు ఈటెల రాజేందర్ అన్నతోనే ఉన్నారని చెప్పారు. " కూకట్ పల్లి నియోజకవర్గం నుండి భారీ బైక్, కార్ ర్యాలీగా వెళ్లారు. అధిక సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు...

# పాఠశాలను సందర్శించిన కామారెడ్డి జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ మున్సిపల్ కేంద్రంలోని ఎంపీపీ ఎస్ పోలీస్ లైన్, ఎంపీ యుపిఎస్ హరిజనవాడ పాఠశాలలను గురువారం కామారెడ్డి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆకస్మికంగా సందర్శించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు మొదలుపెట్టే అంశంపై ఫీల్డ్ లెవల్లో ఏఈలు, ఎంఈఓ లు ,హెచ్ఎం లకు, అవగాహన కల్పించారు. ఆయన వెంట సంబంధిత విద్యాశాఖ అధికారులు, సిబ్బంది, తదితరులున్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:




బాన్సువాడ పట్టణంలోని యశోద ప్రైవేట్ ఆసుపత్రిలో గురువారం లయన్స్ క్లబ్, ఆర్ఎంపి, పిఎంపి, అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో వైద్యులు ఉచిత వైద్య శిబిరంతోపాటు క్యాన్సర్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య శిబిరంలో ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి రోగులకు మందులను అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ లైన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ దుద్దాల అంజిరెడ్డి తో పాటు లైన్స్ క్లబ్ ప్రతినిధులు, ఆర్.ఎం.పి, పి.ఎం.పి అసోసియేషన్ ప్రతినిధులు, రోగులు, తదితరులు, పాల్గొన్నారు.

# గురుకుల విద్యార్థి కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలి

**బీఎస్పీ ఇబ్రహింపట్నం అసెంబ్లీ అధ్యక్షులు గ్యార మల్లేష్**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



గురుకుల పాఠశాలలపై ప్రభుత్వ పర్యవేక్షణ లోపించడంతో గురుకుల పాఠశాల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారిందని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బీఎస్పీ పార్టీ అధ్యక్షులు గ్యార మల్లేష్ ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేందుకు తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసిందని, ప్రభుత్వ నిర్లక్ష్యం ఫలితంగా విద్యార్థుల జీవితాలు గాలిలో దీపంలా మారుతున్నాయని అందుకు ఉదాహరణ ఇటీవల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో చోటు చేసుకున్న సంఘటన అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఆరో తరగతి విద్యన భ్యసిస్తున్న ప్రశాంత్ అనే విద్యార్థి కలుషిత ఆహారం తిని తీవ్ర అస్వస్థతకు గురై మృతి చెందడం జరిగిందన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణ లోపం తోనే ఒక విద్యార్థి నిండు ప్రాణాలను బలి తీసుకున్నారని ఆయన మండిపడ్డారు. తమ కొడుకును గురుకుల పాఠశాలలో చదివిస్తే అతని భవిష్యత్తు బాగుంటుందని భావించిన ఆ విద్యార్థి తల్లిదండ్రులకు కడుపు కోతే మిగిలిందన్నారు. భువనగిరి గురుకుల పాఠ శాలలో ఇద్దరు అమ్మాయిలు మృతి చెందిన సంఘటన మరువక ముందే సూర్యాపేటలో ఇంటర్ చదువుతున్న విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని, వీటన్నిటికీ ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని,ప్రభుత్వం చేసిన హత్యలుగానే తాము భావిస్తున్నామన్నారు. ఇటీ వల రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి సంఘటనలు పునరావృతం కావడం దురదృష్టకరమన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం ఫలితంగా ఓ కుటుంబానికి కడుపుకోత మిగిల్చిందని, బాధిత కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని లేని పక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వం పై బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతామని గ్యార మల్లేష్ హెచ్చరించారు. మృతి చెందిన విద్యార్థి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగంతో పాటు 50 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రతి గురుకుల పాఠశాలలో ఒక్క కౌన్సిలింగ్ సైకాలజిస్ట్ నియమించాలని, గురుకుల పాఠశాలలో నాణ్యతతో కూడిన ఆహారాన్ని అందించేలా దృష్టి సారించాలని, విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలని బి.ఎస్.పి పార్టీ నాయకులు గ్యార మల్లేష్ డిమాండ్ చేశారు.

# భవిత కేంద్రంలో విద్యార్థులకు వ్యాయామ పరీక్షలు




టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలోని భవిత కేంద్రంలో గురువారం ఫిజియోథెరపిస్ట్ గంగాధర్ దివ్యాం గులకు వ్యాయామ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు భవిత కేంద్రాన్ని దివ్యంగ విద్యార్థులకు ప్రతి గురువారం నిర్వహించి శిబిరాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నాగేశ్వరరావు, ఫిజియోథెరపిస్ట్ గంగాధర్, వసంత్ కుమార్, వెంకట, పద్మ ,విద్యార్థులు, తదితరులు ,పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
19-04-2024
5

# అదుపుతప్పి ఆటో బోల్తా....

**ప్రమాదంలో 12 మంది వ్యవసాయ కూలీలు**

**నలుగురికి తీవ్ర గాయాలు ఆసుపత్రికి తరలింపు**

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:

అదుపు తప్పి ఆటో బోల్తా పడ్డ సంఘటన వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలంలో గురువారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వర్ధన్నపేట మున్సిపాలిటీలోని తాళ్లకుంట తండాకు చెందిన 12 మందికూలీలు కడారి గూడెం గ్రామానికి వెళ్తున్న ఆటో మూలమలుపు వద్ద అదుపు తప్పి బోల్తా పడడంతో గాయాలయ్యాయి. గాయాలైన వారిలో కమలమ్మ, భుక్య సత్తమ్మ, హూస్య, భద్రమ్మ, గుగులోతు ఐలమ్మ, బానోతు సరోజన, అమ్లి శిరిష, భూక్య విజయ, గుగులోతు రామ, బుజ్జి, కిషన్ డ్రైవర్ ఉన్నారు. డ్రైవర్ కూడా తాళ్లకుంటకు చెందినవాడే, వీరందరిని చికిత్స నిమిత్తం





వర్ధన్నపేటలోని ప్రైవేటు దవాఖానకు తరలించారు. ఇందులో



4గురికి తీవ్ర గాయాలయ్యాయి.

# మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేత

**కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి**



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన జెట్టి బుచ్చమ్మ గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందింది. వారి కుటుంబ సభ్యులను పరమార్శించి రూ.5000ల ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఏపూరి సతీష్, గ్రామ శాఖ అధ్యక్షుడు చంద్ర రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ ఉప్పరగొని సంజీవ, మాజీ వార్డ్ మెంబర్, ఉప్పరగొని యాదయ్య, భూపని బలరాం, ఉప్పల వెంకటేష్, పులగొని గోపాల్, చింతల సత్యనారాయణ, జక్కుల శ్రీశైలం, వనవోని గోపాల్, వనవోని వెంకటేష్, సుదరగొని రాములుతదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతి కార్యకర్త పనిచేయాలి : బండి రమేష్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



బూత్ కమిటీ సభ్యుల నుంచి ఎంపి స్థాయి వరకు ప్రతి కార్యకర్త పార్టీ విజయానికి తప్పని సరిగా కృషి చేయాలని కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ సూచించారు. 19న జరిగనున్న విస్తృత స్థాయి సమావేశం సందర్భంగా కెపిహెచ్బి కాలనీ రోడ్ నెంబర్ వన్ లోనీ సితార హోటల్లో ముఖ్య నాయకుల తో కూకట్‌పల్లి నియోజకవర్గ కోఆర్డి నేటర్ వినయ్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బండి రమేష్ మాట్లాడుతూ బూత్ స్థాయిలో వీలైనంత త్వరగా కమిటీలు నియమించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి రెండు డివిజన్లకు కలిపి ఒక దగ్గర త్వరలో సమావేశం ఏర్పాటు చేయనున్నట్టు ఆయన పేర్కొన్నారు. ఏఐసిసి ఆదేశాల మేరకు ప్రతి ప్రయోజనాల కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో విజయంమే లక్ష్యంగా పోరాడాలని సూచించారు. ఈ సమావేశంలో టీ పిసిసి కార్యదర్శి సత్యం శ్రీరంగం, ఏ , ఏ బ్లాక్ నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, సతీష్ రెడ్డి , గొట్టుముక్కల వెంకటేశ్వరరావు , కొప్పిశెట్టి దినేష్ కుమార్ ,9 డివిజన్ అధ్యక్షులు , మహిళ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మద్యం తరలింపుపై వర్ధన్నపేట పోలీసుల దాడులు..

**ఒక వ్యక్తిపై కేసు నమోదు, టవేరా వాహనం సీజ్**

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:





అక్రమంగా మద్యం తరలిస్తున్న ఒక వ్యక్తిని వరంగల్ జిల్లా వర్ధన్నపేట పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో వర్ధన్నపేట మండల పరిధిలో పోలీసులు ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా గురువారం వర్ధన్నపేట మండలం ఇల్లంద వద్ద వాహనాలు తనిఖీలు చేస్తుండగా టవేరా వాహనంలో ఎనిమిది బీర్ల కాటన్లను గుర్తించారు. వాటికి ఎలాంటి రసీదులు లేకపోవడంతో బీర్ల కాటన్లను సీజ్ చేశారు. ఈ ఘటనతో ప్రమేయమున్న ఒక వ్యక్తిపై కేసు నమోదు చేసి టవేరా వాహనాన్ని సీజ్ చేశామని పోలీసు అధికారులు తెలిపారు. ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ పాటించాలని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్య లు తప్పవని వర్ధన్నపేట ఎస్సై ప్రవీణ్ కుమార్ సూచించారు.

# ఐ.ఎన్.టి.ఎస్.ఓ ఒలంపియాడ్ ఎగ్జామ్‌లో శ్రీ చైతన్య ఖల్సా విద్యార్థుల ప్రభంజనం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:





బహుమతులు అందుకోవడమంటే వైజ్ఞానిక గెలుపును ప్రకటించుకోవడమేనని శ్రీ చైతన్య విద్యా సంస్థల ఏజీఎం సతీష్ అన్నారు. ఐ.ఎన్.టి.ఎస్.ఓ పోటీ పరీక్షలలో తమ విద్యార్థులు మొత్తం 112 బహుమతులు కైవసం చేసుకోవడం ఎంతో గర్వంగా ఉందన్నారు. గణితం సైన్సు సామాజిక శాస్త్రాలే కాకుండా వర్తమాన అంశాలపై విద్యార్థుల ప్రతిభను పరిశీలించే ఈ పోటీ పరీక్షలో హయత్ నగర్ లోని శ్రీ చైతన్య ఖల్సా బ్రాంచ్ విద్యార్థులు వరుసగా 1,2,3,4 5 ర్యాంకులు 8 మంది అందుకోగా 33 కన్సోలేషన్ బహుమతులు 71 గోల్డ్ మెడల్స్ తో పాటుగా సర్టిఫికెట్స్ మొత్తం 112 బహుమతులు పొందారు. ఈ సందర్భంలో ఏజిఎం సతీష్ విద్యార్థులను అభినందిస్తూ ప్రసంగించారు. సాంకేతిక జ్ఞానం పరుగులు తీస్తున్న ఈ యుగంలో విద్యార్థులు దాని వేగాన్ని అందిపుచ్చుకోవాలంటే విద్యార్థి దశ నుండే వారికి తగిన శిక్షణ ఉండాలన్నారు.విశ్వ రహస్యాల పట్ల ఆసక్తి తన చుట్టూ ఉన్న సమాజం పట్ల పరిశీలనా శక్తిని పెంపొందించేందుకు తగిన వసతుల కల్పనను వారికి అందుబాటులో ఉంచినప్పుడే ఇది సాధ్యమైతుందని ఆ బాధ్యతలను నిర్వహించడంలో శ్రీ చైతన్య ఎల్లప్పుడు ముందు బాగంలో ఉంటుందన్నారు. ఎంతో ఉత్సాహంగా నిర్వహించిన ఈ బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఆర్.ఐ వెంకట్ రెడ్డి, కోఆర్డినేటర్లు రవి,జితేందర్,హయత్ నగర్ శ్రీ చైతన్య ఖల్సా బ్రాంచ్ ప్రిన్సిపల్ శ్రీమతి కిరణ్మయి,డీన్ మోహన్, సి.ఇన్చార్జి ఉమాకాంత్,ఎ.ఒ. శేఖర్, ఒలంపియాడ్ ఇన్చార్జి కృష్ణవేణి ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పరీక్షలలో మంచి ఫలితాలు సాధించాలి

**జిల్లా కామన్ ఎగ్జామినేషన్ బోర్డు సెక్రటరీ గారే కృష్ణమూర్తి**

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:



విద్యార్థులు పరీక్షలను సమర్థవంతంగా రాసి మంచి ఫలితాలను సాధించాలని జిల్లా కామన్ ఎగ్జామినేషన్ బోర్డు సెక్రటరీ గారే కృష్ణమూర్తి, మండల నోడల్ అధికారి ఆర్. సదానందంలు అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి డి.వాసంతి ఆదేశాలకు మేరకు 1వ తరగతి నుండి 9వ తరగతి వరకు నిర్వహించబడుతున్న సమ్మేటివ్ అసెస్మెంట్-2 (ఎస్ఏ-2)పరీక్షల నిర్వహణ పర్యవేక్షణలో భాగంగా గురువారం వర్ధన్నపేట మండలంలోని వివిధ పాఠశాలలను జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు సెక్రటరీ గారే కృష్ణమూర్తి, మండల నోడల్ అధికారి ఆర్.సదానందంతో కలిసి పర్యవేక్షించారు. వర్ధన్నపేట మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ పాఠశాల, జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల, ఇల్లంద గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల, కేజీబీవీ పాఠశాల, పుష్కోస్ ప్రైవేటు పాఠశాలలను సందర్శించి, నిర్వహించబడుతున్న తరగతుల వారి పరీక్షలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 1వ తరగతి నుండి 9వ తరగతి వరకు గల విద్యార్థులకు పరీక్షల పట్ల అవగాహన కలిగే విధంగా విద్యార్థులు పరీక్షలను ఉపయోగించుకొని, భవిష్యత్తులో రాయబోయే పబ్లిక్ పరీక్షలకు సంసిద్ధులుగా తయారు చేయడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ప్రతి విద్యార్థి పరీక్షల పట్ల భయం లేకుండా ఆందోళన చెందకుండా ప్రశ్నకు సరిపడినంత జవాబు రాసే విధంగా అవగాహన కలిగి ఉండాలని ఆకాంక్షించారు. విద్యార్థులు రాసేటువంటి సమాధానం అంశాలు జవాబు పత్రాలను మూల్యాంకనం చేసేలా ఉపాధ్యాయులకు అర్థమయ్యే విధంగా విద్యార్థులు రాయాలన్నారు. ఉపాధ్యాయులు ఏరోజు కారోజు నిర్వహించబడేలా వారి తరగతుల జవాబు పత్రాలను మూల్యాంకనం చేసి విద్యార్థులకు ఫలితాలు వెల్లడించే విధంగా ప్రధానోపాధ్యాయులు చొరవ చూపాలన్నారు. అట్టి ఫలితాలపై అధికారులు సూచించినట్లు ఆన్లైన్ సబ్మిషన్ పూర్త చేసే విధంగా ఏప్రిల్ 23న విద్యార్థులందరికీ ప్రగతి పత్రాలు అందించేలా ఉపాధ్యాయులను సంసిద్ధులను చేసి, సరియైన సమయంలో పూర్తి చేయుటకు ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి ఆర్.సదానందం, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాదు రమేష్, ఇల్లంద ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ, కేజీబీవీ ఇల్లంద ఓఎస్ కరుణాశ్రీ, పుష్కోస్ పాఠశాల యాజమాన్యం, పాఠశాల ఉపాధ్యాయులు దేవయ్య , మదన్మోహన్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి లో భారీ మెజారిటీతో గెలిచి కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం..



**వి.పూజిత జగదీశ్వర్ గౌడ్, హాఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి కి సంపూర్ణ మద్దతుగా నిలుస్తున్న శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు ముక్తకంఠంతో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థికి ఓటు వేసి గెలిపిస్తామని తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ హాఫీజ్ పెట్ డివిజన్ ఓల్డ్ హాఫీజ్ పెట్ గ్రామం నందు హాఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,నాయకులు,కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు..

# ఎన్సిపి పార్టీ ఉమ్మడి జిల్లాల అత్యవసర సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఎన్సీపీ పార్టీ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు విఠల్ నాయక్ ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. లోక్సభ ఎన్నికల్లో పోటీలో పాల్గొనడం, భవిష్యత్తు కార్యాచరణ పై సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు. ఎన్నికల్లో గెలుపు ప్రణాళిక, పార్టీ పటిష్టత, వివిధ అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహ్మద్ పాషా, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ హలీమ్, నిజామాబాద్ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ గౌస్, నిజామాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు గంగదాసు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో సామాన్యుడికి ఓటు వేసి గెలిపించాలని తీర్మానం చేశారు.

# నేడు వర్ని సీసీడీలో కాంగ్రెస్ కార్యకర్త సమావేశాన్ని విజయవంతం చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:




బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండలంలోని సీసీడీలో శుక్రవారం జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా వర్ని-రుద్రూర్ మండలాల కార్యకర్తల సమావేశం అసెంబ్లీ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమానికి విచ్చేయుచున్న పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ కుమార్ షెట్కార్ ,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి పాల్గొంటున్నారు అని కాంగ్రెస్ నాయకులు గురువారం ఒక ప్రకటనలు పేర్కొన్నారు .ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పిసిసి డెలిగేట్ డాక్టర్ కూనీపూర్ రాజారెడ్డి వర్ని మండలం జలాల్ పూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో మాట్లాడుతూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరడమైనది.ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు మాధస్తు సుధాకర్,మాజీ సర్పంచ్ వెంకట్ గౌడ్,బిసి సెల్ మండల అధ్యక్షులు నరెడ్ల సాయిలు,మాజీ సర్పంచ్ అన్నం సాయిలు, వెంకట్ గౌడ్, హన్మాగౌడ్, గోవర్ధన్, బాలు,కృష్ణ,భూమా గౌడ్, నగేష్, సుభాష్ కార్యకర్తలు తదితరులు, పాల్గొన్నారు.

# పలు వివాహాది శుభకార్యాలకు హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు

**తెలిపిన బారాస పార్టీ బాన్సువాడ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండల పరిధిలోని సైద్ పూర్ గ్రామం గూగ్లోత్ మీరా బాయి కుమారుడు శ్రీకాంత్ వివాహానికి హాజరై నూతన వధూవరులు శ్రీకాంత్ - రుచిత లకు శుభాకాంక్షలు తెలిపారు.బాన్సువాడ పట్టణ కేంద్రంలోని భారత్ గార్డెన్ లో బోర్లం గ్రామం గొబ్బురి భాస్కర్ రెడ్డి కుమార్తె తేజశ్రీ వివాహానికి హాజరై నూతన వధూవరులు తేజశ్రీ - రాజ్ సుభాష్ రెడ్డి లకు శుభాకాంక్షలు తెలిపారు. బాన్సువాడ పట్టణ కేంద్రంలోని పి ఆర్ గార్డెన్ లో పట్టణ వాస్తవ్యులు గోపని నర్సింలు కుమార్తె శ్రీ సాయి ప్రసన్న, హన్మాజీ పెట్ గ్రామం గంగమ్మ రాజయ్య కుమారుడు రవీందర్ వివాహానికి హాజరై నూతన వధూవరులు శ్రీ సాయి ప్రసన్న - రవీందర్ లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వివాహాది శుభకార్యాలలో నియోజకవర్గ నాయకులు, ప్రజాప్రతినిదులు భాస్కర్ రెడ్డి వెంట ఉన్నారు.

TIMES OF VARTHA (18-04-24)f_times of varha main (13-2).qxd 4/19/2024 6:21 AM Page 6



# మూడోసారి మోడీ ప్రభుత్వం రాబోతుంది

- రఘునందన్ రావు
- మెదక్ జిల్లాలో జనసముద్రంగా మారిన కాషాయం జెండాలూ.. అధిక సంఖ్యలో పాల్గొన్న బిజెపి కార్యకర్తలు
- మొదటి సెట్టు నామినేషన్ దాఖలు చేసిన రఘునందన్ రావు, గోవా సీఎం, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి

మెదక్ బీజేపీ అభ్యర్థిగా రఘునందన్‌రావు నామినేషన్ దాఖలు చేశారు. పార్టీ నేతలు, కార్యకర్తలతో కలిసి మెదక్ కలెక్టరేట్ వద్దకు ఆయన భారీ ర్యాలీగా వెళ్లారు. అనంతరం, ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పించారు. మరో వైపు, మల్కాజిగిరి లోక్‌సభ స్థానానికి బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ నామినేషన్ దాఖలు చేశారు. శామీర్‌పేట నుంచి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌కు ఈటల కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీగా చేరుకున్నారు. ఎన్నికల ప్రచారంలో 50 రోజులుగా ప్రజల అభిప్రాయాలు వింటున్నా మని, ఫిర్ ఏక్ బార్ మోడీ సర్కార్ అని ప్రజలు అంటున్నారని చెప్పారు. ఎక్కడ చూసినా అబ్ కీ బార్ చార్ సౌ పార్ నినాదాలే వినిపిస్తున్నాయన్నారు. మోడీ ఉంటేనే దేశం అభివృద్ధివైపు మరింతగా దూసుకెళ్తుందని ప్రజలు భావిస్తున్నారన్నారు. మోడీ పాలనలో ఉపాధి అవకాశాలు మెరుగయ్యాయని ఈటల రాజేందర్ వివరించారు. మోడీ పాలన వల్లే భారతీయులకు విదేశాల్లో గౌరవం పెరిగిందని చెబుతున్నారని, కరోనా కష్టకాలంలో ప్రజల ప్రాణాలను ప్రధాని కాపాడారని ఈటల రాజేందర్ తెలిపారు. తమ జీవితాల్లో మోడీ వెలుగులు నింపారని బడుగు వర్గాలు అంటున్నారని, మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గ ప్రజలు తమ వెంటే ఉన్నారని ఈటల చెప్పారు. కేసీఆర్, రేవంత్ డబ్బు సంచులతో నాయకుల తలలకు వెల కట్టారని తీవ్ర ఆరోపణలు చేశారు. మినీ ఇండియాగా మల్కాజిగిరికి మారుపేరు ఉందని ఈటల రాజేందర్ చెప్పుకొచ్చారు. ఇక, మహబూబ్‌నగర్ ఎంపీ బీజేపీ అభ్యర్థి డీకే అరుణ కూడా గురువారం నామినేషన్ వేశారు. రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్‌తో కలిసి మహబూబ్‌నగర్ కలెక్టరేట్‌కు వెళ్లిన ఆమె రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రవికి నామినేషన్ పత్రాలు అందజేశారు. అంతకు ముందు పట్టణంలోని కాటన్ మిల్ వెంకటేశ్వర స్వామి దేవాలయం నామినేషన్ పత్రాలకు డీకే అరుణ పూజలు నిర్వహించారు.

వెంకటేశ్వర స్వామి ఆలయం నుంచి కలెక్టరేట్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి బిజెపి మెదక్ పార్లమెంటు సభ్యులు రఘునందన్ రావు గోవా సీఎం ఈ సందర్భంగా మాట్లాడుతూ 10 ఏండ్ల లో కేసీఆర్ తెలంగాణ ను దోపిడీ చేసిండు.. నేడు కాంగ్రెస్ దోపిడీ చేస్తోంది.తెలంగాణ లో జరిగిన అభివృద్ధి అంతా కేంద్రం నిధులతో జరిగింది. తెలంగాణ కు వచ్చిన విద్యా సంస్థలను హరీశ్ సిద్దిపేట కు తరలించారు. బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి రెడ్డి ని కలెక్టర్ నుంచి ఎమ్మెల్సీ చేశారు..తెలంగాణ నుంచి దోపిడీ చేసేందుకు తెలంగాణ లో ఇండ్లు,మరుగుదొడ్లు మోడీ ఇచ్చారు. మరోసారి మోడీ ప్రధాని కావడం ఖాయం హామీలు నెరవేర్చని కాంగ్రెస్ ను ఇంటికి పంపాలి వికసిత్ భారత్, వికసిత్ తెలంగాణ కోసం బీజేపీ ని గెలిపించాలి ఒకే దేశం ఒకే ఎన్నిక బీజేపీ నినాదం పదేండ్లు చూసింది ట్రైలర్ మాత్రమే.. అసలు సినిమా ముందుందీ దేశంలో మోడీ రావాలంటే తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక ఎంపీ స్థానాలు గెలిపించాలిప్రతి బీజేపీ కార్యకర్త ఇంటింటికి వెళ్లి మోడీ పథకాలు వివరించాలి. రఘునందన్ ను అత్యధిక మెజార్టీ తో గెలిపించి ఢిల్లీ కి పంపాలితెలంగాణ రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికల ప్రక్రియ నేటి నుంచి ప్రారంభమైంది. సార్వత్రిక ఎన్నికలతో పాటు మెదక్ కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గం ఉపఎన్నికకు గురువారం నోటిఫికేషన్ విడుదలైంది.నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైన తొలిరోజే బీజేపీ అభ్యర్థులు ఈటల రాజేందర్, డీకే అరుణ, రఘునందన్ రావు నామినేషన్లు వేశారు. ప్రత్యేక పూజల అనంతరం, భారీ ర్యాలీగా నామినేషన్ వేసేందుకు బయల్దేరారు.

## బీజేపీ ఎంపీ అభ్యర్థి నామినేషన్ ర్యాలీలో పాల్గొన్న బిజెపి యువ కార్యకర్తలు

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి నిజాంపేట్



మెదక్ జిల్లా నిజాంపేట మండలం చల్మెడలో గల బిజెపి పార్టీ శ్రేణులు బిజెపి పార్టీ యువ కార్యకర్తలు ఈరోజు బిజెపి ఎంపీ మాధవనేని రఘునందన్ రావు చేపట్టిన నామినేషన్ ర్యాలీ కార్యక్రమంలో చల్మెడ గ్రామానికి చెందిన బిజెపి నాయకులు బూత్ అధ్యక్షులు.జూపల్లి సందీప్ గౌడ్,శ్రీకాంత్,ప్రమోద్, బైండ్ల శివకృష్ణ, శాల వినయ్, మహేష్, నరేష్, కరుణాకర్, శేఖర్, ఎల్లం. మరియు ఇతర ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు తరపున ఎమ్మెల్యే రోహిత్ రావు నామినేషన్ దాఖలు



టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి

మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ తరపున మొదటి శెట్టి నామినేషన్ను మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు కు మొదటి సెట్ నామినేషన్ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రోహిత్రాలతో పాటు నరసాపూర్ కాంగ్రెస్ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి, మెదక్ డిసిసి అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అర్ధరాత్రి రకాల వర్షం.. రైతులకు భారీ ఎత్తున నష్టం..



టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి నిజాంపేట్

మెదక్ జిల్లా నిజాంపేట మండల కేంద్రంలో రాత్రి కురిసిన వడగండ్ల వర్షానికి పంట పొలాల్లో తో పాటు మార్కెట్లో ఆరబోసిన వరి ధాన్యం తడిసి ముద్దలు అయ్యాయి. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఈ అకాల రాళ్ల వర్షాల వలన చేతికి వచ్చిన పంటలు కూడా నష్టపోతున్నాయని వరికుప్పధాన్యాలు పూర్తిగా నానిపోయాయని. తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతులు వాపోతున్నారు. అదేవిధంగా కొనుగోలు కేంద్రాల వద్ద వరి ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని రైతులు వేడుకుంటున్నారు

## రాయిలాపూర్‌లో ఘనంగా విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి రామయంపేట్



మెదక్ జిల్లా రామయ్యపేట మండలం రాయలపూర్ గ్రామం లో శివ పంచాయతన నవగ్రహ ధ్వజ యంత్ర శిఖర ప్రతిష్ఠ మహోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈరోజు విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం లో తోగోట పీఠాధిపతి శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విగ్రహ ప్రతిష్ఠ అనంతరం భక్తులకు ప్రవచనాలు వినిపించారు. ఈ సందర్భంగా శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామి మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఆలయ ప్రాంగణంలో అన్నదాత కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజలు భక్తులు యువకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# డస్ట్ లారీలపై వర్ధన్నపేట ఎస్సై ప్రవీణ్ కుమార్ కొరడా..



లారీలను తనిఖీ చేస్తున్న ఎస్సై ప్రవీణ్ కుమార్

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా

వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో హెవీలోడ్ తో వెళ్తున్న 10 డస్ట్ లారీలను నిలిపివేసి సంబంధిత పత్రాలు తనిఖీ చేసి, అనంతరం హెవీ లోడ్ తో వెళ్తున్న లారీలపై ఫైన్ విధించారు. డస్ట్ వల్ల ప్రజల ఇబ్బందులను గమనించిన పోలీసులు గ్రామాలలో ప్రజలు, ద్విచక్రవాహనాదారుల ఇబ్బందులు పడుతున్నారని తగు జాగ్రత్తలు తీసుకొవాలని లారీ డ్రైవర్లకు తెలిపారు.



ఇల్లంద జాతీయ రహదారిపై ధర్నా చేస్తున్న గ్రామ ప్రజలు

### డస్ట్ లారీలతో ప్రజలు ఇబ్బందులు...

వరంగల్ ఖమ్మం జాతీయ రహదారి ఎన్ హెచ్ 563పై నిత్యం డస్ట్ లారీలతో ఇబ్బందులు పడుతున్నామని, వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన ప్రజలు స్వచ్ఛందగా రోడ్డుపైకి వచ్చి, బైఠాయించి నిరసన చేయడంతో రోడ్డుపై భారీగా వాహనాలు నిలిచిపోయ్యాయి. విషయం తెలుసుకుని పోలీసులు మీకు ఇబ్బందులు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని లారీ డ్రైవర్లకు తెలుపుతామని ప్రజలకు చెప్పడంతో ధర్నా విరమించారు.

## ఎమ్మెల్యే రోహిత్ రావు వాహనం తనిఖీ



టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి చిన్న శంకరంపేట

మెదక్ జిల్లా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు వాహనాన్ని చిన్న శంకరంపేట పరిధిలో గల చెక్పోస్ట్ వద్ద వాహనాన్ని క్షుణంగా తనిఖీ చేశారు. ఎమ్మెల్యే రోహిత్ రావు పోలీసులకు పూర్తిగా సహకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమన్వయంతోనే సూపర్ పాలన సాధ్యమవుతుందని మెదక్ నియోజకవర్గం ఎమ్మెల్యే మైనాంపల్లి రోహిత్ రావు అన్నారు. మెదక్ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో హైదరాబాదు నుండి మెదక్ నియోజకవర్గం లోని పలు కార్యక్రమంలో హాజరవుతున్న తరుణంలో చిన్న శంకరంపేట పరిధిలో ఎమ్మెల్యే వాహనాన్ని పోలీసులు తనకి చేశారు పోలీసుల కు ఎమ్మెల్యేల పూర్తిస్థాయిలో సహకరించారు.

## 108 కళాశాలతో శతకటాభిషేకం


టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి రామయంపేట్



మెదక్ జిల్లా రామయంపేట మండల కేంద్రంలోని శ్రీ కళ్యాణ రామచంద్రస్వామి దేవాలయంలో చివరి రోజు శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నేడు ఆలయ ప్రాంగణంలో పూర్ణహుతి కార్యక్రమం నిర్వహించారు అనంతరం ఆలయంలో మూలమూర్తులకు 108 కళాశాలతో శతకటాభిషేకం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామి వారికి చక్రస్నానం కార్యక్రమాన్ని నిర్వహించి నేటి ఉత్సవాలు ముగుస్తాయని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ శ్రీ కళ్యాణ రామచంద్ర స్వామి మహోత్సవానికి హాజరైన భక్తజనుల కు అందరికీ రాముల వారి కృపా కటాక్షాలు. ఎప్పుడూ ఉండాలని ప్రజలు ఎప్పుడూ ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఆశీర్వదించారు

## రాష్ట్రం నిప్పుల కుంపటి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



వేసవి ముదురుతు న్న కొలదీ రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు మరింత పైపైకి పెరిగిపోతున్నాయి. ఈ సీజన్‌లో గురువారం అ త్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఏకంగా 45 డిగ్రీలు దాటేశాయి. నల్లగొండ జిల్లా మాడుగుల పల్లిలో 45.2 డిగ్రీలు నమోదయ్యాయి. రాష్ట్రంలో ని మరికొన్ని ప్రాంతాల్లో కూడా ఇదే విధమైన ఉ ష్ణోగ్రతలు నమోదయ్యాయి. మంచిర్యాల జిల్లా హాజిపురలో 45.2, వనపర్తి జిల్లా వెల్గొండలో 45. 1, ములుగు జిల్లా కాసిమ్‌దేవ్ పల్లి .వనపర్తి జిల్లా గొర్రెకుంట,ములుగు జిల్లా మేడారం , మంగపేట కేంద్రాల్లో 45.1డిగ్రీలు నమోదయ్యాయి. కొమ్మె ర,వెల్గటూరు, అయ్యగారిపల్లి 45డిగ్రీలు నమోదయ్యాయి. శుక్రవారం గరిష్ట ఉష్ణోగ్రతలు కొన్ని జి ల్లాల్లో 2నుండి 3డిగ్రీలకు పెరిగే అవకాశాలు ఉన్నట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. దక్షిణ విదర్భ నుండి మరత్వాడ ,ఉత్తర అం తర్గత కర్ణాటక మీదుగా దక్షిణ అంతర్గత కర్ణాటక వరకూ సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మి ఎత్తు లో కొనసాగిన ద్రోణి బలహీనపడింది. మన్నార్ గ ల్ఫ్ నుండి దక్షిణ తెలంగాణ వరకు సగటు సముద్రమట్టానికి 1.5 కి.మి ఎత్తులో కొనసాగిన ద్రోణి కొమరిన్ ప్రాంతం నుండి అంతర్గత తమిళనాడు ,రాయలసీమ మీదుగా దక్షిణ తెలంగాణ వరకు సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మి ఎత్తులో కొనసాగుతోంది.

### ధర్మాసాగర్‌లో 31.3 మి.మి వర్షం

రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. శనివారం ఉరుములు మెరుపులతో గంటకు 30నుండి 40కి.మి వేగంతో వీచే ఈదురు గాలులతో కూడి తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశాలు ఉన్నట్టు తెలిపింది. కాగా గురువారం రాష్ట్రంలోని పలు చోట్ల తేలికపాటి వర్షాలు పడ్డాయి. రంగారెడ్డి జిల్లా ధర్మాసాగర్‌లో 31.3మి.మి వర్షం పడింది. ప్రొద్దటూరులో 13.3, దొమ్మాయిగూడ,బండ్లగూడలో 12, కుషాయిగూడలో 10.8, సఫాయిగూడలో 5.3, రాజీవ్‌నగర్‌లో 5,మౌలాలిలలో 4.5, మన్నెగూడలో 3.5, ధరూర్‌లో 3.3, కాప్రాలో 2.3,మల్కాజిగిరిలో 2, ప్రశాంత్‌నగర్లో 2 మి.మి చొప్పున వర్షం కురిసింది.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
19-04-2024



## మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు సమక్షంలో చేరిన ఎంపిటిసి సభ్యులు



టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి నిజాంపేట్

మెదక్ జిల్లా నిజాంపేట మండలం నందిగామ గ్రామంలో నగరంతాండ గ్రామాల ఎంపీటీసీలు లద్ద సురేష్ రవి నాయక్ గురువారం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి డాక్టర్ రోహిత్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదల్లు టిఆర్ఎస్ పాలల్లో అభివృద్ధికి నోచుకోలేక పోయిందని విమర్శించారు మెదక్ యువ కెరటం డైనమిక్ ఎమ్మెల్యే మైనపల్లి రోహిత్ రావు చేస్తున్నటువంటి అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

## పేద ప్రజలకు అండగా డివిజి ట్రస్ట్.. కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

### స్కూల్ ఫీజ్ నిమిత్తం ఆర్థిక సాయం...

### రూ.40,000ల చెక్కు అందించిన యువనేత రామకృష్ణ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ , యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ చేతులమీదుగా ఎల్లమ్మబండ మోంటెసరీ స్కూల్లో రెండోవ తరగతి, ఆరోవ తరగతి చదువుతున్న పీజేఆర్ నగర్ కు చెందిన సీనియర్ నాయకుడు కొత్తపల్లి యాదగిరి ఇద్దరు పిల్లలకు స్కూల్ ఫీజు నిమిత్తం డీవీజీ ట్రస్ట్ ద్వారా రూ.40,000ల చెక్కును కాంగ్రెస్ నాయకులతో స్కూల్ యాజమాన్యానికి పంపించడం జరిగింది. కార్యక్రమంలో గుడ్ల శ్రీనివాస్, పోశెట్టిగౌడ్, యాదగిరి, సంగమేష్, అగ్రవాసు, నగేష్, సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు నిరతంరము విద్యుత్ అందజేయాలి

### ఎన్పీడీసీఎల్ సీ.ఎం.డీ. వరుణ్ రెడ్డి



టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:

ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిరంతరం విద్యుత్ అందజేయాలని ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి తెలిపారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణంలో గురువారం నిర్వహించిన విద్యుత్ సిబ్బందికి ట్రైనింగ్ ప్రోగామ్ నిర్వహించారు. దీనికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రజలకు నిరంతంరం విద్యుత్ అందజేయాలంటే 33/11కేవీ, 11కేవీ లైన్లను నిరంతరం పర్యవేక్షించాలని ఆయన అధికారులకు, సిబ్బందికి సూచించారు. అలాగే ప్రతినెల 33/11కేవీ సబ్ స్టేషన్లను సమస్యలు లేకుండా మెయింటేనెన్స్ చేయాలని అన్నారు. కొత్తగా విధులకు హాజరౌవుతున్న జూనియర్ లైన్ మెన్లకు నాలుగు రోజులు పాటు ట్రైనింగ్ ఉంటుందన్నారు. అందరూ దానిని సద్వినియోగం చేసుకోవాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్రావు, అనందం, సంజీవరావు, రాజు, విద్యుత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడే తొలి సమరం

(మొదటి పేజీ తరువాయి)..

కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ జరుగుతుందని, అన్ని పోలింగ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్లను ఏర్పాటు చేశామని ఇసి తెలిపింది. పోలింగ్‌కు కొద్ది రోజుల ముందే అదనంగా నియమించిన 361మంది పరిశీలకులు (127 మంది జనరల్, 67 మంది పోలీసు, 167 మంది వ్యయ పరిశీలకులు) ఆయా నియోజకవర్గాలకు చేరుకున్నారు. కొన్ని రాష్ట్రాలలో ప్రత్యేక పరిశీలకులను కూడా ఇసి నియమించింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ గత రెండు సంవత్సరాలుగా లోక్‌సభ ఎన్నికల కోసం సన్నాహాలు చేస్తున్నారు. తొలి దశ ఎన్నికలలో తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్న కేంద్ర మంత్రులలో నితిన్ గడ్కరీ (నాగపూర్), కిరణ్ రిజిజు (అరుణాచల్ ప్రదేశ్ పశ్చిమ), అర్జున్‌రాం మేఘావల్ (రాజస్థాన్‌లోని బికనేర్), సర్బానంద సోనోవాల్ (అస్సాంలోని దిబ్రూగఢ్), జితేంద్ర సింగ్ (జమ్మూ కశ్మీరులోని ఉధంపూర్), భూపేంద్ర యాదవ్ (రాజస్థాన్‌లోని ఆల్వార్) ఉన్నారు. తెలంగాణ గవర్నర్ పదవికి ఇటీవల రాజీనామా చేసిన తమిళిసై సౌందరరాజన్ చెన్నై సౌత్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు. మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కమల్ నాథ్ కుమారుడు, కాంగ్రెస్ సిట్టింగ్ ఎంపి నకుల్ నాథ్ ఛింద్వారా నుంచి మరోసారి తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. త్రిపురలోని రెండు లోక్‌సభ స్థానాలలో ఒకటైన పశ్చిమ త్రిపుర స్థానానికి తొలి దశలో పోలింగ్ జరగనున్నది. ఈ స్థానం నుంచి బిజెపి అభ్యర్థిగా మాజీ ముఖ్యమంత్రి బిప్లబి కుమార్ దేబ్, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు ఆశిష్ కుమార్ సాహా తలపడుతున్నారు.

# పోచారంలో భాజపా శ్రేణుల గడపగడపకు బీజేపీ

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి







ఎడపల్లి మండలంలోని పోచారంలో గ్రామంలో గురువారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గడపగడపకు బిజెపి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన పార్టీ కార్యకర్తలతో కలిసి గడపగడపకు బిజెపి కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వఓ అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను,నరేంద్ర మోడీ దేశానికి చేస్తున్న సేవలను,రాష్ట్ర అభివృద్ధిలో కేంద్ర నిధుల పాత్రను ఆయన ప్రజలకు వివరించారు.రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు గట్టి బుద్ధి చెప్పి భారతీయ జనతా పార్టీకి పట్టం కట్టాలని ఎంపీగా మళ్ళీ ధర్మపురి అరవిందును గెలిపించుకోవా లని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల శాఖ అధ్యక్షుడు ఇంద్రకరణ్,భూత్ అధ్యక్షులు కమ్మరి భూమేశ్వర్, నాయకులు జక్కురంజిత్, తాడెంఅబ్బాయ్య, కోలారాజు, కట్టసాయి,పాటు పలువురు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోమటిరెడ్డి బ్రదర్స్ పెద్ద చీటర్స్...

- మాజీ మంత్రి జగదీష్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు
- పార్లమెంటు ఎన్నికల తర్వాత రేవంత్ బీజేపీలోకి వెళ్లడం ఖాయం
- రేవంత్ రెడ్డి లిల్లీ పుట్ అనడంలో ఎటువంటి సందేహం లేదు..
- కేసీఆర్ అనుభవం, కమిట్మెంట్ ముందు వీరంతా లిల్లీ పుట్స్
- కాంగ్రెస్ లో ఐదేళ్ల పాటు సిఎంలను కొనసాగించే అలవాటు లేదు..
- కోమటిరెడ్డి బ్రదర్స్ ఏదో ఒకరోజు జైలుకు వెళ్లడం ఖాయం..
- నల్లగొండ జిల్లాను తాకట్టు పెట్టి.. కోట్లు సంపాదించింది కోమటిరెడ్డి బ్రదర్స్ కాదా..?
- పోటీపడుతున్న కుర్మ యాదవ్, గౌడ సమాజం, పుంజుకుంటున్న బీసీ నినాదం
- నేను ఉద్యమకారుడును.. తల తెగినా.. తలవంచను..



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ ప్రత్యేక ప్రతినిధి

పార్లమెంటు ఎన్నికల తర్వాత రేవంత్ బీజేపీ లోకి వెళ్ళడం ఖాయమని మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. నల్లగొండ పట్టణంలో మీడియాతో మాట్లాడిన ఆయన తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్న కోమటిరెడ్డి బ్రదర్స్ పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రజల కోసం ఎన్ని సార్లు అయినా జైలుకు వెళ్లే దమ్ము నాకు ఉందని జగదీష్ రెడ్డి అన్నారు. నేను ఉద్యమకారుడినని ఫైటర్‌ను నన్ను విమర్శించే అర్హత కోమటిరెడ్డి సోదరులకు లేదన్నారు. కోమటిరెడ్డి సోదరులకు నడివంతరపు సిరి వచ్చి కింద మీద ఆగడం లేదన్నారు. కోమటిరెడ్డి సోదరులకు బ్రోకర్లు అని పేరుందని, కోమటిరెడ్డి బ్రదర్స్ జిల్లా రాజకీయాల్లో మేధావులు అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. నల్గొండ జిల్లా అన్నదాతలను మోసం చేసి, ఫ్లోరోసిస్ బాధితులు వాళ్ళు గుల్ల చేసుకొని వారి బొక్కలు అరిగిపోతున్నాప్పటికి స్వార్థపరులైన కోమటిరెడ్డి బ్రదర్స్ స్వార్థ రాజకీయాలు చేస్తూ, సాగర్ నీళ్లను ఆంధ్రకు అమ్మి అప్పటి సీఎం వైఎస్ఆర్ వద్ద ముడుపులు తీసుకున్న వెదవలు కోమటిరెడ్డి సోదరులు అన్నారు. వైఎస్ ఇచ్చిన భిక్ష తో బ్రతికిన వాళ్ళు, కేసీఆర్ పై అవాకులు చవాకులు మాట్లాడటం సిగ్గు చేటన్నారు. ఇప్పటికైనా వారు తమ నైజంను మార్చుకోకపోతే జాగ్రత్త బిడ్డ, లాగు విప్పి కొడతామని హెచ్చరించారు. నోరు అదుపులో పెట్టుకోవాలని వార్నింగ్ ఇచ్చారు. రేవంత్ బూట్లు తుడుస్తూ ఆయన సంక నాకుకుంటూ కోమటిరెడ్డి అన్నదమ్ములు పబ్బం గడుపుతున్నారని తీవ్ర స్థాయి లో విరుచుకుపడ్డారు. మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ లో ఉంటూ బీజేపీ కి ఓటెయ్యాలని చెప్పిన దగాకోర్ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఫైనాన్స్ సంస్థ లను మోసం చేస్తూ కోట్లాది రూపాయలను దోచుకున్న వీరు ఆగ్రగ్భ శ్రీమంతుల్లాగా బిల్డప్ ఇస్తున్నారని ఆరోపించారు. నా చరిత్ర ఎంటో, మీ చరిత్ర ఎంటో చర్చ పెడదామా అంటూ సవాల్ విసిరారు. తమ కుటుంబ చరిత్ర ఆస్తులపై మీడియా మిత్రులు విచారించాలని జగదీష్ రెడ్డి కోరారు. కోమటిరెడ్డి సోదరుల బలుపు అనగగోడతామన్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్ జిల్లాకు పట్టిన శని అంటూ విరుచుకుపడ్డారు. వ్యక్తిగత ఆరోపణలు చేయడం నాకు అలవాటు లేదని, అలా చేయడం మొదలు పెడితే కోమటి రెడ్డి బదర్స్ ప్రజలలో తిరగలేరని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి లిల్లి పుట్ అనడంలో ఎటువంటి సందేహం లేదన్న జగదీష్ రెడ్డి కేసీఆర్ అనుభవం, కమిట్మెంటు ముందు వీరంతా లిల్లి పుట్స్ అన్నారు. గత 120 రోజుల పాలనలో ప్రజలకు పనికొచ్చే పనులు ఏమైనా చేశారా..? అంటూ ప్రశ్నించారు. రేవంత్ ముమ్మాటికీ బీజేపీ మనిషే... బీజేపీ లోకి పోతాడు అని కాంగ్రెస్ మంత్రులే లీక్ లు ఇస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ లో ఐదేళ్ల పాటు సిఎంలను కొనసాగించే అలవాటు లేదన్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్ ఏదో ఒకరోజు జైలుకు వెళ్లడం ఖాయం అన్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్ ను చూసి గోబెల్స్ సిగ్గు పడతాడన్నడని జగదీష్ రెడ్డి, గోబెల్స్ రికార్డును బద్దలు కొట్టిన ఘనులు కోమటిరెడ్డి బ్రదర్స్ అంటూ ఎద్దేవా చేశారు. కేసీఆర్ జోలోకి వస్తే తన్ని తరిమిస్తాం అని జగదీష్ రెడ్డి హెచ్చరించారు.

# తొలిరోజు నామినేషన్ల జోరు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



రాష్ట్రంలో తొలి రోజు నామినేషన్ల సందడి నెలకొంది. 42 మం ది అభ్యర్థులు 48 నామినేషన్లు దాఖలు చేశారు. లోక్‌సభ ఎన్నికలతో పాటు కంటోన్మెంట్ ఉప ఎ న్నికకు నోటిఫికేషన్ వెలువడగా ప్రధాన పార్టీ అభ్యర్థులతో పాటు స్వతంత్ర అభ్యర్థులు గురు వారం నామినేషన్లు దాఖలు చేశారు. బిజెపి అ భ్యర్థులు ఈటల రాజేందర్, డి.కె.అరుణ, రఘునందన్ రావుతో పాటు పలువురు స్వతంత్ర అ భ్యర్థులు నామపత్రాలు దాఖలు చేశారు. రాష్ట్రం లో 17 లోక్‌సభ నియోజకవర్గాలు, కంటోన్మెం ట్ ఉప ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేయటంతో నామినేషన్ల పర్వం మొదలైంది. తొలిరోజు పలువురు బిజెపి అభ్యర్థులతో పాటు స్వతంత్ర అభ్యర్థులు నామినేష న్లు దాఖలు చేశారు. బీజేపీ నేతలు ఆలయాల్లో పూజలు నిర్వహించి, పార్టీ నేతల సమక్షంలో ఎ న్నికల అధికారులకు నామపత్రాలు సమర్పించారు. మల్కాజిగిరి లోక్‌సభ స్థానానికి బిజెపి అ భ్యర్థిగా ఈటల రాజేందర్ మేడ్చల్ కలెక్టరేట్‌లో నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఉదయం శామీర్‌పేట్‌లోని తన నివాసంలో కేంద్రమంత్రు లు హర్‌దీప్‌సింగ్ పూరి, కిషన్ రెడ్డితో కలిసి సభ ఏర్పాటు చేసిన ఈటల, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వరకు పార్టీ శ్రేణులతో కలిసి ర్యాలీగా వె ళ్లారు. కలెక్టరేట్‌లో ఎన్నికల రిటర్నింగ్ అధికారి కి రాజేందర్, ఆయన సతీమణి రెండు సెట్ల నా మినేషన్ పత్రాలను సమర్పించారు. రాష్ట్రంలో ఎవరూ ఊహించని విధంగా అత్యధిక సీట్లతో గెలవబోతున్నట్లు ఈటల ఆశాభావం వ్యక్తం చేశారు. మహబూబ్‌నగర్ లోక్‌సభ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి డికె అరుణ పట్టణంలోని కాటన్ మిల్ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నామపత్రాలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, పార్టీ శ్రేణులతో కలిసి కలెక్టరేట్‌కు ర్యాలీగా వెళ్లారు. ఒబిసి మోర్చా జాతీయ అధ్యక్షుడు, ఎంపి లక్ష్మణ్ సమక్షంలో రిటర్నింగ్ అధికారి రవి నాయక్‌కు డికె అరుణ నామినేషన్ పత్రాలు అందజేశారు. అనంతరం లక్ష్మణ్‌తో కలిసి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. మూడు నెలలకే ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన కాంగ్రెస్, తనను ఓడించేందుకు కుట్రలు చేస్తోందని అరుణ ఆరోపించారు. మెదక్ బీజేపీ అభ్యర్థిగా రఘునందన్ రావు నామినేషన్ దాఖలు చేశారు. పార్టీ నేతలు, కార్యకర్తలతో కలిసి మెదక్ కలెక్టరేట్ వద్దకు వెళ్లిన ఆయన, ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేశారు. ధన బలానికి, జన బలానికి మధ్య జరుగుతున్న పోరులో ప్రజలు తనకు అండగా నిలవాలని కోరారు. నాగర్ కర్నూల్‌లో బిజెపి అభ్యర్థి భరత్ ప్రసాద్, కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవి తరఫున వారి ప్రతిపాదకులు నామినేషన్ వేయగా, మహబూబ్‌నగర్‌లో ఓ స్వతంత్ర అభ్యర్థి నామినేషన్ వేశారు. మెదక్‌లో 4 నామినేషన్లు దాఖలు కాగా కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు తరఫున ఎంఎల్‌సి మైనంపల్లి రోహిత్ నామపత్రాలు దాఖలు చేశారు. అదే విధంగా మరో ఇద్దరు స్వతంత్రులు నామినేషన్ వేశారు. జహీరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి సురేశ్ షెట్కార్ తరఫున, నల్గొండ బీజేపీ అభ్యర్థి సైదిరెడ్డి తరఫున వారి ప్రతిపాదకులు తొలి రోజు నామినేషన్ వేశారు. చేవెళ్లలో మూడు నామినేషన్లు, పెద్దపల్లి లోక్‌సభ నియోజకవర్గానికి 4 నామినేషన్లు దాఖలయ్యాయి. ఆదిలాబాద్ లోక్‌సభ స్థానానికి ఇద్దరు స్వతంత్రులు నామపత్రాలు సమర్పించారు. వరంగల్ లోక్‌సభ స్థానానికి మూడు, మహబూబాబాద్ స్థానానికి ఒక నామినేషన్ దాఖలైంది. మొత్తంగా తొలిరోజు 42 మంది అభ్యర్థుల నుంచి 48 నామినేషన్లు దాఖలయ్యాయి.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
19-04-2024



మూడు దశాబ్దాల క్రితం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో గ్రామీణ ప్రాంతాల్లో నివసించే దళిత, గిరిజన విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలనే సంకల్పంతో ఉమ్మడి రాష్ట్ర హరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 12 ఎకరాల సువిశాల స్థలంలో సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలను ఏర్పాటు చేసింది. వివిధ జిల్లాల నుండి హరిజన సంక్షేమ శాఖ హాస్టల్లో ఐదవ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్య అభ్యసించేందుకు చేరుతున్న విద్యార్థుల సంఖ్య అంచలంచలుగా పెరిగి 650 మందికి చేరింది. అధ్యాపకుల సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది. ప్రిన్సిపాల్‌తో పాటు బోధన సిబ్బంది, నాలుగో తరగతి సిబ్బంది కోసం సుమారు 26 క్వార్టర్స్ ఉండాల్సింది కేవలం నాలుగు సిబ్బంది కోటలు రెండు ఫోర్త్ క్లాస్ సిబ్బంది క్వార్టర్స్ ఉండటం గమనార్హం.




## భువనగిరి గురుకుల సంక్షేమశాఖ హాస్టల్‌లో

# అవినీతి కుంభకోణం!

- ప్రభుత్వ మెనూ ప్రకారం సరుకులను సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్ల చేతివాటంపై విచారణ జరపి కఠినంగా శిక్షించాలి
- సంవత్సరాల తరబడి విధులకు రాకుండా సంతకాలు పెట్టి జీతాలు కాజేస్తున్న సిబ్బందిపై విజిలెన్స్ విచారణతో నిగ్గుతేల్చాలి?

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

ప్రభుత్వాలు మారుతున్న, హరిజన, గిరిజన విద్యార్థుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని అంటూ ప్రకటనలకు పరిమితమవుతున్నారు తప్ప సంక్షేమ హాస్టల్లను ఆధునీకరించి వసతులు కల్పించడంలో విఫలం కావడంతో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు సమస్యల లోగిళ్ళలో కొట్టుమిట్టాడు తున్నారు. సంక్షేమ శాఖ హాస్టల్‌పై సంబంధిత అధికారుల అజమాయిశీ లేకపోవడంతో ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం మంజూరు చేస్తున్న కోట్లాది రూపాయల నిధులు దుర్వినియోగం పాలవుతున్నాయని దళిత, గిరిజన ఐక్యవేదిక సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. విద్యార్థులతోనే ఉంటూ సహా పంక్తి భోజనాలు చేస్తూ విద్యాభివృద్ధికి పాటుపడాల్సిన ఉపాధ్యాయులు హైదరాబాద్‌కు ఆప్ అండ్ డౌన్ చేస్తూ విధులు నిర్వహిస్తున్నా పట్టించుకునే నాథుడు లేకపోవడం.. మరికొందరైతే సంతకాలు పెట్టకుండానే సంవత్సరాల తరబడి జీతాలు కాజేస్తున్నారని ఆరోపణలు వెలుగు చూస్తున్న విచారణ జరిపి చర్యలు చేపట్టిన సోషల్ వెల్ఫేర్ అధికారులు కరువయ్యారని ఆరోపణలు ఉన్నాయి. ఇటువంటి సమస్యల మధ్య తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ సొసైటీ గురుకుల పాఠశాలలు కొట్టుమిట్టాడుతున్నది. అణగారిన హరిజన గిరిజన గ్రామీణ ప్రాంతాలకు చెందిన కుటుంబాల విద్యార్థులకు అత్యున్నతమైన విద్యను 5 వ తరగతి నుండి ఇంటర్ వరకు విద్యను సాంఘిక సంక్షేమ శాఖ గురుకులాల ద్వారా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 500 రెసిడెన్షియల్ పాఠశాలలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిం చుతున్నది. అయితే ఈ పాఠశాలలో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారం కోసం ఏనాడు ఆ సంస్థ ఉన్నత అధికారులు చర్యలు చేపట్టకపోవడంతో కోట్లాది రూపాయల అవినీతి చోటు చేసుకుంటున్నదని ఆరోపణలు వెలుగు చూస్తున్న ఆసంస్థ అధికారులు చూసిచూడనట్లు వ్యవహరిం చడంతో ఈ సంస్థకు ఉన్న పేరు మసకబారిపోతుంది. విద్యార్థులకు కావాల్సిన కనీస అవసరాల విషయంలో కూడా సంబంధిత అధికారులు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లకపోవడంతో నామ్ కే వాస్తే సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ సంస్థలుగా మారాయి. 2014లో ఈసంస్థ స్వతంత్ర సంస్థగా మారినప్పటికీ ఈగురుకులాలలో ఐదో తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థుల నిత్యం మరుగుదొడ్లు లేక, స్నానాల గదులు సరిపోను లేక అనుభవిస్తున్న గోసను చూసే ఉన్నతాధికారులు కళ్ళు ఉన్న కబోదులుగా మారాయని యాదాద్రి భువనగిరి జిల్లా దళిత సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు బర్రె జాంగిర్ ఆరోపిస్తున్నారు. ఆ సంస్థ పేరు గొప్ప.. చర్యలు దిబ్బల తయారైందన్నారు. తెలంగాణ ప్రభుత్వం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన మోను ద్వారా నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించడం ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం. గురుకులాలలో పనిచేసే ప్రిన్సిపాల్, వార్డెన్స్, అధ్యాపక బృందం అవినీతికి పాల్పడడంతో రోజువారి మినులో పొందుపరిచిన నాణ్యత ఆహార ప్రమాణాలతో విద్యార్థులకు అందించాల్సింటుంది. కానీ పర్య వేక్షించే అధికారులే కాంట్రాక్టర్లతో కుమ్మక్కై నాసిరకం ఆహార పదార్థాలు విద్యార్థులకు అందజేస్తూ లక్షల రూపాయలను సంపాదించుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.



అంతేగాక విద్యాసంస్థలో పనిచేస్తున్న అనేకమంది అధ్యాపకులు ప్రిన్సిపాల్స్ లతో కుమ్మక్కై విధులకు హాజరు కాకుండానే విధుల ఉపస్థితి రిజిస్టర్ లో రోజు విధులకు హాజరైతున్నట్లు సంతకాలు పెట్టి నెల నెల జీతాలు పొందుతున్నట్లు విశ్వసనీయ సమా చారం. ఇదిలా ఉండగా సొసైటీ నిబంధనల మేరకు విద్యార్థులకు అందించే రోజువారి అల్పాహారం, మధ్యాహ్నం భోజనం సాయంత్రం స్నాక్స్ రాత్రి భోజనం, వాటి నాణ్యత ప్రమాణాలను సంబంధిత గురుకు ల పాఠశాలల అధ్యాపకులు సమగ్రంగా పరిశీలించి ప్రతిరోజు, వారాం తం, నెలవారీ నివేదికలను రూపొందించి, సొసైటీ రూపొందించిన సాఫ్‌వేర్‌లో అప్లోడ్ చేసి ఉన్నతాధికారులకు నివేదికలను పంపించాల్సి ఉంటుంది. అంతేగాక నమోదైన విద్యార్థుల హాజరు, మెనూ జాబితా యొక్క ప్రారంభ నిల్వలు, నమోదు చేసిన, మిగిలిన బ్యాలెన్స్ నిలువల వివరాలను కూడా తేదీల వారీగా నమోదు చేసుకున్న వాటిని ఉన్నత అధికారులకు నివేదికలద్వారా సమర్పించాల్సి ఉంటుంది. అంతేగాక తేదీల వారీగా కొనుగోలు చేసిన సామాగ్రి, కాంట్రాక్టర్లు సప్లై చేసిన సామాగ్రి సమగ్ర వివరాలను హెడ్ ఆఫీస్ కు ప్రతిరోజు అప్ లోడ్ చేయాలి అంటుంది. అంతేకాక ప్రభుత్వం రూపొందించిన మెనూ మేరకు రోజువారీగా విద్యార్థులకు అందజేసే అల్పాహారం, భోజనం, స్నాక్స్, రాత్రి భోజనంలో విద్యార్థులకు అందజేస్తున్న కూరల, కూరగా యల వివరాలను అంశాల వారీగా ఉన్నత అధికారులకు నివేదికలను గురుకుల పాఠశాల సిబ్బంది అందించాల్సి ఉంటుంది. కానీ అనేక సాంఘిక సంక్షేమ శాఖ హాస్టళ్లలో తనఖీలు చేపట్టకపోవడం, నామమాత్రపు విజిలెన్స్ ఆడిట్ కావడంతో, కోట్లాది రూపాయల ప్రభుత్వ నిధులు అవినీతి అధికారులకు వరంగామారుతున్నాయని దళిత సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. ప్రతినెల ఇంటర్ పిల్లలకు, అదేవిధంగా ఐదవ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్య అభ్యసించే పిల్లలకు ప్రభుత్వం అందజేయాల్సిన కాస్మాటిక్ చార్జెస్ కూడా పిల్లలకి ఇవ్వకుండా సంక్షేమ శాఖ పాఠశాలలో ప్రిన్సిపాల్ సిబ్బంది కాచేస్తున్నట్లు విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. కాస్మాటిక్ చార్జెస్ చెల్లించమని విద్యార్థులు ప్రిన్సిపాల్, వార్డెన్ లకు అడిగితే ప్రభుత్వం నుండి నిధులు మంజూరు అయినప్పుడు మీ అకౌంట్లో ఫోన్ పే ద్వారా పంపు తామని ప్రిన్సిపాల్ కొన్ని సంవత్సరాల ుగా దాటేస్తున్నట్లు విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపించారు. విద్యార్థులకు అందజేసే తిను బండారురాల నాణ్యత ప్రమాణాలను పరీక్ష చేసే ఫుడ్ సేఫ్టీ అధికారులు సంవత్సరానికి ఒకసారి నామ మాత్రంగా సంక్షేమ గురుకుల పాఠశాలను సందర్శించి ప్రిన్సిపాల్ వార్డెన్ ఇచ్చిన డబ్బులు తీసుకొని కొన్ని శాంపిలను తీసుకొని వెళ్ళిపోతుంటారని విద్యార్థులే ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రతి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, విడతలవారీగా విధులు నిర్వహిస్తూన్న వార్డెన్లు, వంట చేసే కుక్కులు సరుకులు సరఫరా చేసే కాంట్రాక్టర్లతో మిలాఖతై ప్రతి నెల వారి అక్రమార్చన ఎంతో ప్రతి నెల ఆడిట్ చేసే అధికారులకే తెలువాలని దళిత విద్యార్థి సంఘాల నేతలు ఆరోపిస్తున్నారు. అంతే గాక సంక్షేమ హాస్టల్‌లో విద్యాభ్యసించే విద్యార్థులకు ప్రతినెల లో 20 రోజులు ప్రతి విద్యార్థికి ఉడకబెట్టిన గ్రుడ్లు, నెలలో 12సార్లు వారికి అరటి పండ్లు, వారంలో ప్రతిరోజు స్నాక్స్, వారంలో ఐదు సార్లు మటన్ గాని చికెన్ తో రాత్రిపూట భోజనంలో గురుకుల పాఠశాల అధ్యాపక బృందం అందజేయాల్సి ఉంటుంది కానీ ప్రభుత్వం రూపొందించిన మోను చార్ట్ ప్రకారం విద్యార్థులకు నాణ్యత ప్రమానాలతో కూడిన అల్పాహారాలుగాని భోజన సదుపాయాలు, స్నాక్స్ కానీ అందజేయడం లేదని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి. గురుకులాల పాఠశాలల ప్రిన్సిపల్, సిబ్బంది తో కాంట్రాక్టర్లకు కుముక్కై మోను చార్ట్ ప్రకారం విద్యార్థులకు అందజేయకుండా వారి ఇష్టానుసారంగా మెనూ అందజేయడం విద్యార్థులు అనేక మార్లు అర్ధాకలితో ఉండాల్సి వచ్చిందని తెలిపారు. సంక్షేమ శాఖలో జరుగుతున్న అసాంఘిక అక్రమ కార్యక్రమాలపై ఆకస్మిక తనిఖీలు చేసి చర్యలు చేపడితే గురుకుల పాఠశాలలో ప్రతి సంవత్సరం జరుగుతున్న అవినీతి లెక్కలు, గురుకుల సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ విడుతలవారిగా విధులను నిర్వహిస్తున్న వార్డల్ల చేతివాటం వెలుగు చూసేదని బర్రె జాంగిర్ ఆరోపిస్తున్నారు. భువనగిరి గురుకుల పాఠశాలకు కాంట్రాక్టర్లు సరఫరా చేస్తున్న సామాగ్రి విలువ సుమారు పది లక్షలు అయితే మెనూ ప్రకారం 56 రకాల దినుసులను ఆయా కాంట్రాక్టర్ల సరఫరా చేయాల్సి ఉంటుంది. భువనగిరి గురుకుల పాఠ శాలకు కిరానం, గ్రుడ్లు కాంట్రాక్టర్ గాదె శ్రీనివాస్. గాదే సంజీవ, కూరగాయలు చేస్తుంటారు. చిందం సత్తయ్య అనే కాంట్రాక్టర్, చికెన్, మటన్ సరఫరా చేస్తుంటారు. పాలును విజయ మిల్క్ గ్యాస్ సిలిండర్ సప్లై చేస్తున్న శ్రవణ్ అనే వ్యక్తి వంటగదిలో పనిచేసేందుకు కావలసిన మనుషులను ఎవరు నియమించుకుంటున్న విషయంపై ఉన్నత అధికారులులతో సమగ్ర విచారణ జరిపితే సంవత్సరాల తరబడి చోటు చేసుకుంటున్న భారీ అవినీతి కుంభకోణం వెలుగు చూసేదని విద్యార్థులు తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా భువనగిరి సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలలో గత దశాబ్ద కాలంగా చోటుచేసుకుంటున్న అవినీతి అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి సంబంధిత ఉన్నతాధికారులు, పాఠశాల ప్రిన్సిపాల్ సిబ్బంది పై కఠినమైన చర్యలు చేపట్టాలని దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

# పదేళ్లలో పది లక్షల కోట్లు

మొదటి పేజీ తరువాయి)..

ఒక్క అవినీతి మచ్చ లేదన్నారు. తాను ఎలాం టి అక్రమాలకు పాల్పడలేదన్నారు. తాను ఎవరినీ బెదిరించలేదని, ఎవరిపైనా పక్షపాత ధోరణితో వ్యవహరించలేదన్నారు. తనపై కొందరు అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. తనపై విమర్శలు చేసిన వారికి ప్రజలు గతంలోనే బుద్ధి చెప్పారన్నారు. నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి అభివృద్ధి కోసం పని చేశానని భావిస్తేనే ఓటేయాలన్నారు. తనను మళ్లీ గెలిపించి ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు .గత పదేళ్లలో తెలంగాణ రాష్ట్రానికి పన్నుల వాటా పంపిణీ కింద అందించిన నిధులు, సంక్షేమ కార్యక్రమాల కింద చేసిన ఖర్చు , అర్హులైన లబ్ధిదారులకు వివిధ పథకాల కింద అందించిన రుణాలకు చెల్లించిన వడ్డీ రాయితీ, రైతులకు కనీస మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేసిన వ్యవసాయ ఉత్పత్తుల గురించి ప్రస్తావించారు. ప్రపం చ వ్యాప్తంగా ఫెర్టిలైజర్స్ ధరలు పెరిగితే మన దగ్గ ర కొరత లేకుండా ఇచ్చామని ఆయన చెప్పారు. ఒక యూరియా బస్తా మీద 2236 రూపాయల సబ్సిడీని కేంద్రం ఇస్తుందన్నారు. పీఎం కిషన్ సమ్మాన్ నిధి కింద రైతులకు పెట్టుబడి సాయం ఇస్తున్నామని ఆయన తెలిపారు. ఆసియలోనే అది పెద్ద బయో మెడికల్ రీసెర్చ్ సెంటర్ కు హైదరాబాద్ లో భూమి పూజా చేశామన్నారు. 889 కోట్లతో సమ్మక్క సారక్క ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రజలు తనను గెలిపించారు కాబట్టి వారికి జవాబు దారిగా ఉండాల న్నారు. తాను ఏం చేశానో దాదాపు 300 పేజీలతో పుస్తకాన్ని తయారు చేశామన్నారు. మొదటి సారి హోం శాఖ సహాయ మంత్రిగా పని చేశానని వెల్లడించారు. సహాయ మంత్రిగా 8 రాష్ట్రాలకు ఇంచార్జ్ గా ఉన్నానని అన్నారు. ఆర్టికల్ 370 తొలగించినప్పుడు నేను హోం శాఖలోనే ఉన్నానని తెలిపారు. ఆర్టికల్ 370 రద్దులో నేను భాగం కావ తన అదృష్టం అన్నారు. కరోనా వచ్చినప్పుడు హోం శాఖను నోడల్ మినిస్ట్రీ ఏర్పాటు చేసింది ప్రభుత్వం అని తెలిపారు. నోడల్ సెంటర్ కు ఇంచార్జ్ గా పని చేసి, కరోనా టైంలో సేవ చేశానని వెల్లడించారు. రెండున్నర ఏళ్ల తరువాత నాకు మూడు శాఖలు ఇచ్చి క్యాబినెట్ మినిస్టర్ గా అవకాశం



ఇచ్చారన్నారు. కల్చర్ మినిస్టర్ గా దేశ వ్యాప్తంగా ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ నిర్వహించానని అన్నారు. కేంద్ర మంత్రిగా దేశానికి సేవ చేసే అవకాశం దక్కిందని వెల్లడించారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిర్మాణం చేపడుతున్న జాతీయ రహదార్లు, రైల్వే లైన్లు, కాజీపేటలో నిర్మిస్తున్న రైల్ మ్యానుఫాక్చరింగ్ యూనిట్, వరంగల్ లో ఏర్పాటు చేయనున్న పీఎం మిత్ర టెక్స్ టైల్స్ పార్కు, రామగుండంలో కొత్తగా నిర్మించిన ఎరువుల కర్మాగారం, కొత్త థర్మల్ పవర్ ప్లాంట్లు, హైదరాబాద్ మెట్రోకు వ యబిలిటీ గ్యాప్ ఫండింగ్ కింద అందించిన ని ధులు, సిద్ధిపేట జిల్లా ములుగులో నిర్మించి కొం డా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యానవన విశ్వవిద్యాల యం, ములుగు జిల్లాలో సమ్మక్క సారక్క కేంద్రీ య గిరిజన యూనివర్సిటీ, బీబీనగర్ ఎయిమ్స్, హైదరాబాద్ ఐఐటీ, పశువుల ఔషధాల మీద పరిశోధనల కోసం నిర్మించిన దక్షిణాసియాలోనే అతిపెద్ద బయో మెడికల్ రీసెర్చ్ సెంటర్, కరోనా సమయంలో మొదలు పెట్టిన ఉచిత రేషన్ బియ్యం పంపిణీ, వ్యాక్సినేషన్, రైతులకు సబ్సిడీ కింద అందిస్తున్న ఎరువులు తదితర అంశాల గురించి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వివరించారు.

# టచ్‌లో 25 మంది ఎమ్మెల్యేలు! : కేసీఆర్



మొదటి పేజీ తరువాయి)..

సీట్లు మాత్రమే ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఉండనిస్తారా? అని ప్రశ్నించారు. 'రేవంత్‌రెడ్డి బీజేపీలోకి పోతాడని కేటీఆర్ అంటుండు. ఆయన బీజేపీలోకి వెళ్లి ప్రభుతాన్ని ఏర్పాటు చేయాలంటే 58 మంది కాంగ్రెస్ సభ్యులు కావాలి. ఎవంత్ వెంట అంతమంది పోరు. పాత కాంగ్రెస్, కరుడుగట్టిన కాంగ్రెస్ వాళ్లు ఆయనతో పోరు. దీంతో ఏం జరుగుతదో అర్థం కావడంలేదు. మోదీ ప్రమాదకరమైన వ్యక్తి. రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు ఎటైనా దారితీయవచ్చు. బీజేపీ జమానాలో ఏమైనా సాధ్యమే. నవంబర్, డిసెంబర్ కల్లా ప్రభుత్వం ఉ ంటుందో ఉండదో కూడా తెలియదు' అని కేసీఆర్ అనుమానం వ్యక్తంచేశారు. మధ్యంతర ఎన్నికలు వచ్చినా రావొచ్చని పేర్కొన్నారు. 20-25 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు టచ్‌లోకి వచ్చారని, అక్కడ పరిస్థితి బాగాలేదని, వాళ్లు వస్తామంటున్నారని తెలిపారు. 'మావాడు బీజేపీలోకి పోతాడు' అని వారే చెప్తున్నారని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మనం మాత్రం స్థిరంగా ఉండాలని, ఉగిసలాటలో ఉ ండొద్దని కోరారు. బీఆర్ఎస్ నుంచి పోయిన వాళ్లు మళ్లీ వస్తామంటున్నా తీసుకోబోమని చెప్పానని తెలిపారు. పార్టీ నుంచి పోయిన ముఖ్యనాయకులు కూడా వస్తామంటున్నా అవసరం లేదని చెప్పినట్టు పేర్కొన్నారు. కొత్త నాయకులను తయారుచేసుకుందామని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ బీఫాం దొరికితే చాలు గెలిచేలా పరిస్థితులు మారబోతున్నాయని వివరించారు.

### నాలుగు నెలలకే ప్రజలు విసుగెత్తిపోయారు

అడ్డగోలు, అమలు సాధ్యంకాని హామీలతో అధికారంలో వచ్చిన కాంగ్రెస్ ప్రజల విశ్వాసాన్ని కోల్పోతున్నదని, ప్రజల నుంచి అప్పుడే వ్యతిరేకత మొదలైందని కేసీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ మోసపూరిత హామీలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు సూచించారు. వరికోతలు అవుతున్నాయని, వడ్లు ఎక్కడివక్కడే కుప్పలుగా మిగిలిపోయాయని ఆవేదన వ్యక్తంచేశారు. ధాన్యం కొనడం చేతకాక మిల్లర్ల మీద కేసులు బనాయిస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇస్తామన్న రూ. 500 బోనస్ కూడా లేదని మండిపడ్డారు.

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. APTEL/2007/22828 CELL: 9948789066